ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 02, సెప్టెంబర్ 2023 16 పేజీలు

## ప్రజా పోరాటాలలో పాల్గొనండి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



9వ పేజీలో...

# భద్రాద్రిపై తుమ్మల.. మార్క్

జిల్లాలో నేటికీ చెక్కు చెదరని తుమ్మల బలగం




2 లో..

- తుమ్మల దారే తమ దారి అంటున్న అనుచరులు
- భద్రాచలం అభివృద్ధి పేటెంట్ తుమ్మలదే అంటున్న స్థానికులు
- భద్రాద్రి, అశ్వారావుపేటలో వార్ వన్‌సైడ్ కానుందా ..?
- తుమ్మల రాకతో బీఆర్ఎస్ అంచనాలు మారనున్నాయా?
- మొన్న శ్రీనివాసరెడ్డి.. నేడు తుమ్మల చేరికతో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు
- భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంచార్జ్ పయనమెటు ..?
- నేటికీ బీఆర్ఎస్ అభ్యర్థిపై కొనసాగుతున్న అసంతృప్తులు
- నియోజకవర్గ క్యాడర్‌ను సమన్వయం చేయడంలో విఫలమవుతున్న తెల్లం..?

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో తుమ్మల మార్క్ స్పష్టంగా కనిపిస్తుంది. భద్రాచలం నియోజకవర్గంలో 5 మండలాలలో ప్రధాన అనుచరగణం కలిగిన తుమ్మల నియోజకవర్గ గెలుపు, ఓటములను నిర్దేశించే నాయకుడిగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం పట్టణం ఆనాటి టిడిపి ప్రభుత్వంలో తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి నేటికి భద్రాచలం తుమ్మల పేటెంట్‌గానే నిలిచిపోయింది. ఆనాడు భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో ఎనలేని కృషి చేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుని ఆ గుర్తింపును ఆనాటి అనుచర గణాన్ని నేటికీ నిలబెట్టుకున్నారంటే అది ఒక తుమ్మలకే సాధ్యం. అటువంటి బలమైన అనుచరగణం ఉన్న తుమ్మల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న అనంతరం భద్రాచలం నియోజకవర్గంలో పర్యటిస్తే రాజకీయ సమీకరణాలు ఊహాతీతంగా మారిపోతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఓటరు నమోదుకు నేడు, రేపు ప్రత్యేక క్యాంపులు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల



16వ పేజీలో...




16వ పేజీలో...

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

వివరాలు వెల్లడించిన పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్

# విధి విచిత్రం

- కాంగ్రెస్‌తో పోరాడిన తుమ్మల ఈనాడు అదే పార్టీలోకి
- నలభైఏళ్ల తరువాత రాజకీయ మలుపులు
- ఎవరూ ఎక్కడా శాశ్వతం కాదని నిరూపించిన సన్నివేశం



2వ పేజీలో...

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

రాజకీయాల్లో ఎప్పుడూ ఎవరూ ఎక్కడా శాశ్వతం కాదనే విషయంలో విచిత్రం లేదుగానీ, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరుతుండటం మాత్రం కాసింత వైరాగ్యాన్ని పోగేసింది. "ఏంటీ.,ఇది నిజమా" అనిపిస్తున్నది. ఇదే మాట చాలామంది నుంచి వినిపిస్తున్నది. అసలు ఆయన రాజకీయ జీవితమే కాంగ్రెస్ కి విరుద్ధంగా ఆరంభమైంది. ఆపేరు చెబితేనే తుమ్మల ఎగిరిపడేవారు. ఒకటా రెండా ఏకంగా నలభైఏళ్ళ పాటు ఈ వైరం నిరాటంకంగా సాగింది. అలాంటి వ్యక్తి ఈరోజున మూడురంగులు అద్దుకుంటు న్నారంటే నే ఆశ్చర్యం కలిగిస్తున్నది. పొలిటికల్ అరంగ్రేటం కాంగ్రెస్‌కి విరుద్ధంగా మొదలై.,చివరికి ఆయన అదేచోట ఒదిగిపోబోతున్నారనే సంఘటన

# భద్రాద్రిపై తుమ్మల మార్క్

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి ప్రధాత, అవినీతి మచ్చలేని నాయకుడుగా పేరుపొందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడం లాంఛనమే అనే ప్రచారంతో ఒక్కసారిగా ఉమ్మడి జిల్లాలో రాజకీయ సమ్మేళనాలు వడి వడిగా మారిపోతున్నాయి. గత రెండు నెలల క్రితం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీకి ఊహించని బలాన్ని చేకూర్చగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో తన కంటూ ఒక గుర్తింపును ఏర్పరుచుకుని బలమైన అనుచరగణం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు ఈ నెల 6వ తేదీన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారనే వార్తలతో ఒక్కసారిగా ఇటు కాంగ్రెస్ కార్యకర్తల్లోను.. అటు తుమ్మల అభిమానుల్లోను నూతన ఉత్సాహం కలిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన సామాజిక వర్గానికి దశ దిశా నిర్దేశించగల హోదాలో ఉన్న తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరితే దీని ప్రభావం తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా ఈయన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో తుమ్మల మార్క్ ప్రుస్పష్టంగా కనిపిస్తుంది. భద్రాచలం నియోజకవర్గంలో 5 మండలాలలో ప్రధాన అనుచరగణం కలిగిన తుమ్మల నియోజకవర్గ గెలుపు, ఓటములను నిర్ధేశించే నాయకుడిగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం పట్టణం ఆనాటి టిడిపి ప్రభుత్వంలో తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి నేటికి భద్రాచలం తుమ్మల పేటెంట్‌గానే నిలిచిపోయింది. ఆనాడు భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో ఎనలేని కృషి చేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుని ఆ గుర్తింపును ఆనాటి అనుచర గణాన్ని నేటికి నిలబెట్టుకున్నారంటే అది ఒక తుమ్మలకే సాధ్యం. అటువంటి బలమైన అనుచరగణం ఉన్న తుమ్మల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న అనంతరం భద్రాచలం నియోజకవర్గంలో పర్యటిస్తే రాజకీయ సమీకరణాలు ఊహాతీతంగా మారిపోతాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. భద్రాచలం కరకట్ట నిర్మాణం, తాలిపేరు బ్రిడ్జి నిర్మాణం, శబరి బ్రిడ్జి నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి వంటి అనేక భారీ ప్రాజెక్టుల్లో తుమ్మల కృషి ఎప్పటికి మరువలేనిది. నేటికి భద్రాచలం అంటే తుమ్మల అని తుమ్మల అంటే భద్రాద్రి అభివృద్ధి అనే ఒక మార్క్‌ను కలిగిన నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు అనడం అతిశయోక్తి కాదు.

**–జిల్లాలో నేటికి తుమ్మల బలం పటిష్టం**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలమైన క్యాడర్‌ను కలిగి ఉన్న తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల గెలుపు ఓటములను నిర్ణయించే శక్తి కలదు. ఇప్పటికే అశ్వారావుపేట నియోజకవర్గంలో వేలాది మంది అనుచరులు సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి తుమ్మల వెంట పయనించడానికి సిద్ధమయ్యారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, పాలేరు, నియోజక వర్గాలోను ఇదే పరిస్థితి. అయితే నేటికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన నోటి నుండి ప్రకటన కోసం వేలాది మంది కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలంతో పాటు దుమ్ముగూడెం, చర్ల, ములుగు జిల్లాలో కలిసి వెంకటాపురం, వాజేడు మండలాల్లోని వేలాది మంది కార్యకర్తలు ఆయన పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు. ఒక్కసారిగా ఆయన పార్టీ చేరికపై ప్రకటన చేస్తే నియోజకవర్గ వారీగా సమీకరణాలు మారిపోతాయి. ఇప్పటికే బలమైన క్యాడర్‌ను కలిగి ఉన్న కాంగ్రెస్ పార్టీకి తుమ్మల అనుచరగళం తోడైతే వార్ వన్ సైడేనని కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే ప్రచారం చేస్తున్నారు. ఏది ఏమైనా భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలలో తుమ్మల ప్రభావం అత్యధికంగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. అదేవిధంగా భద్రాద్రి జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో తుమ్మల అనుచరగణం పటిష్టంగా ఉండి ఆయన వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నారు.

**–మొన్న శ్రీనివాసరెడ్డి .. నేడు తుమ్మల చేరికతో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు**

సరిగ్గా రెండు నెలలు క్రితం జూలై 02వ తారీఖున రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాడు జరిగిన బహిరంగ సభ యావత్ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీకు జోష్ నింపింది. అదే జోష్‌తో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలు కైవసం చేసుకుంటామని ఈ జిల్లా నుండి ఏ ఒక్క బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధిని అసెంబ్లీ గేటు దాటనివ్వనని శపథం చేసిన కాంగ్రెస్ ప్రచార కమిటీ కో.కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెక్ పెడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మూడు నెలల ముందుగానే 10 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులను ప్రకటిస్తూ ఎన్నికల వాతావరణానికి తెర లేపారు. అధికార పార్టీ బలంతో పాటు స్థానికంగా అధికారంలో కొనసాగుతున్న శాసనసభ్యులు ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతూ ముందుకు పోతున్నారు. అయితే ఒకానొక దశలో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పై చెయ్యి సాధిస్తున్నట్లు ప్రజల్లోనికి సమాచారం వెళ్ళింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలమైన అనుచరగళం, అవినీతి మచ్చ లేని రాజకీయ నాయకుడిగా పేరు కలిగి, 10 నియోజకవర్గాల్లో వేలాది మంది ప్రజలను పేరు పెట్టి పిలవ గలిగే సమర్ధత కలిగిన తుమ్మల నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో అతని అనుచరగణం ఒత్తిడి మేరకు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చారు. ఇట్టి పరిస్థితులను నిషితంగా పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానం తుమ్మలకు రెడ్‌కార్పెట్ వేస్తూ పార్టీలోకి రావాల్సిందిగా ఢిల్లీ నుండి ఆహ్వానం వచ్చింది. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల సూచనల మేరకు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తుమ్మలను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. దీనిపై తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నెల 6వ తారీఖున తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సూచన ప్రాయంగా అనుచరులు వెల్లడించారు. ఇదే గనుక జరిగితే అటు బీఆర్ఎస్ నుండి మొన్న బయటకు వచ్చిన శ్రీనివాసరెడ్డి ... నేడు బయటకు రాబోతున్న తుమ్మలతో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా నష్టపోనుంది. ఇప్పటి వరకు శ్రీనివాసరెడ్డి వలన జరిగిన నష్టం నుండే తేరుకుని బీఆర్ఎస్ పార్టీ నేడు .. తుమ్మల వలన జరగబోయే షాక్ నుండి తేరుకుని ఉమ్మడి జిల్లాలో నిలదొక్కుకోలగా అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

**–భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంచార్జ పయనమెటు ..?**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అనంతరం జరిగిన 2014, 2018 సార్వత్రిక ఎన్నికలలో ఓటమి చవి చూసిన బీఆర్ఎస్ పార్టీకి ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో భద్రాచలం నియోజకవర్గంలో గెలిచి కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని ధృఢ సంకల్పంతో పనిచేసిన కార్యకర్తలకు ఇటీవల పరిస్థితులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురి చేసింది. నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న అభ్యర్ధి గత రెండు నెలల క్రితం కాంగ్రెస్ తీర్థం తీసుకోవడంతో నియోజకవర్గ ఇంచార్జ్‌గా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణను నియమించడం జరిగింది. ఆది నుండి తుమ్మల అనుచరుడిగా నియోజకవర్గంపై తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్న బాలసానికి నియోజకవర్గ ఇంచార్జ బాధ్యతలు అప్పగించారు. ఆనాటి నుండి ప్రతి రోజు పార్టీని కాపాడుకుంటూ క్యాడర్‌ను సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్ళారు. ఇంతలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ నియోజకవర్గ ఇంచార్జ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుని స్థానిక క్యాడర్‌తో సంబంధం లేకుండా ఖమ్మం ఎమ్మెల్సీతో కలిసి అధిష్టానం ఆశీస్సులు తీసుకున్నారు. అంతేకాకుండా భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధిగా ప్రకటన కూడా అధిష్టానం చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసి అభ్యర్ధిత్వాన్ని వ్యతిరేకించారు. ఒక పక్కన వెంకటరావు అభ్యర్ధిత్వాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీ క్యాడర్ మీద పుండు మీద కారం చల్లినట్లుగా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రమేయం లేకుండా ఖమ్మం జిల్లా నాయకులతోను, తనతో పాటు నాడు కాంగ్రెస్ ... నేడు బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం మరింత ఆగ్రహానికి గురిచేసింది. ఇంతటి నిరాశ, నిస్పృహలతో ఉన్న కార్యకర్తలకు, నియోజకవర్గ ఇంచార్జ్‌కు తుమ్మల కాంగ్రెస్ పార్టీ వైపు పయనిస్తున్నారన్న వార్త తెలియడంతో ఎవరు తుమ్మలతో వెళ్తారు .. ఎవరు బీఆర్ఎస్‌తో మిగులుతారనే సందిగ్ధం నియోజకవర్గంలో ఏర్పడింది. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో శుక్రవారం నియోజకవర్గంలోని 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రధాన పదవులు కలిగిన సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకుని ఎమ్మెల్యే క్యాండెట్‌ను మార్చాలని జిల్లా అధ్యక్షులు, మంత్రిని కలవాలని తీర్మాణం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అధిష్టానం ప్రకటించిన అభ్యర్ధి డా.తెల్లం వెంకట్రావు స్థానిక నియోజకవర్గ కార్యకర్తలతో అంటి అంటనట్లు ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అదేతరహాలో నియోజకవర్గ ఇంచార్జ్‌తో పాటు స్థానిక క్యాడర్ అభ్యర్ధిని మార్చాలని బలమైన వాదనతో అధిష్టానాన్ని కలవడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**–నియోజకవర్గ క్యాడర్‌ను సమన్వయం చేయడంలో విఫలమవుతున్న తెల్లం ..?**

బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళి అనూహ్యంగా యూటర్న్ తీసుకుని బీఆర్ఎస్‌లోకి చేరి టిక్కెట్ చేజిక్కించుకున్న భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి డా.తెల్లం వెంకట్రావు పార్టీ క్యాడర్ పట్ల, నాయకుల పట్ల అంటిముట్టనట్లు ఉంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదే స్థాయిలో క్యాడర్ కూడా తాను ఎవరిని సంప్రదించి పార్టీ మారాడు ..? ఎవరిని సంప్రదించి పార్టీలోకి వచ్చాడు ..? అని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక నేతలను సమన్వయం చేసుకోలేని అభ్యర్ధితో మేము కలిసి పనిచేయలేమని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. అనూహ్యంగా అధిష్టానం ఆశీస్సులు పొంది టిక్కెట్ పొందిన డా.తెల్లం వెంకట్రావు క్యాడర్‌ను, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలని, తానే స్వయంగా బీఆర్ఎస్ నాయకుల వద్దకు వెళ్ళి కలిసి రమ్మని ఆహ్వానించాలని అధిష్టానం ఆదేశించినా ఆ తరహాలో పయనించడం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. అభ్యర్ధి ప్రవర్తన మార్చుకోకపోయినా, అధిష్టానం అభ్యర్ధిని మార్చకపోయినా పాత చరిత్రనే భద్రాచలం నియోజకవర్గంలో పునరావృత్తం కాక తప్పదని పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేస్తూ తప్పటడుగు వేసి కాంగ్రెస్‌కు వెళ్ళిన డా.తెల్లం వెంకట్రావు తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చి నియోజకవర్గ అభ్యర్ధిత్వాన్ని దక్కించుకున్న అతను ప్రతి కార్యకర్తను, పార్టీ స్థానిక నాయకత్వాన్ని కలుపుకుపోవాలని, ఇట్టి విషయంలో విఫలమవుతున్నారని రాజకీయ ప్రముఖులు ఆరోపిస్తున్నారు.

# విధి విచిత్రం

(మొదటి పేజీ తరువాయి..)

ఆసక్తికరంగా చర్చించుకునే అంశమే అవుతున్నది. తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానాన్ని ఒక్కసారి సింహావలోకనం చేసుకుందాం.

**ఓటమి పునాదులపై విజయవిహారం :**

ఒకరకంగా చెప్పాలంటే ఈయన రాజకీయ ఘట్టాలన్నీ ప్రత్యేకమైనవే. 1983లో తెలుగుదేశం నుంచి మొదటి అబ్యర్ధిగా.,కాంగ్రెస్ దిగ్గజం జలగం.ప్రసాదరావు మీద పోటీచేసి ఓటమిపాలయ్యారు. జలగంకి 42494 (52.19శాతం), తుమ్మలకు 36278(44.56శాతం) ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ మెజారిటీ 6207. నాదెండ్ల వెన్నుపోటు, జలగం ప్రసాదరావు ఎన్నిక నుంచి తప్పుకోవడం, కాంగ్రెస్ తరఫున లక్కినేని జోగారావు అబ్యర్ధిత్వం వంటి ఆనుకూలతలు అదృష్టమై స్వల్పవ్యవధిలోనే అంటే 1985లో వచ్చిపడ్డ ఎన్నికల్లో ఈయన మొదటిసారి ఎంఎల్ఎ అయ్యారు. టిడిపికి 49990(51.21శాతం), కాంగ్రెస్ అబ్యర్ధి లక్కినేనికి 46172(47.29శాతం), ఓట్లు పడి కేవలం 3818 ఓట్ల స్వల్ప మెజారిటీతో బయటపడ్డారు తుమ్మల. జలగం కోటని ఢీకొన్న ధీరుడిగా ఎన్‌టిఆర్ తన



క్యాబినెట్‌లో స్థానం కల్పించడంతో, ఇక తుమ్మల రాజకీయ ప్రభ అప్రతిహతంగా వెలిగిపోవడానికి పునాది పడింది. మళ్ళీ ఎన్నికలు 1989 లో జరిగాయి. జలగం ప్రసాదరావుకి 61389(51.55శాతం), తుమ్మలకు 54960(43.59శాతం) ఓట్లు వచ్చి, జలగం చేతుల్లో రెండోసారిఓడిపోయారు. ఆనాడు ప్రభుత్వ వ్యతిరేకత కూడా ఈయన ఓటమికి గల కారణాల్లో ఒకటి. ఆ తరువాత 1994 సంవత్సరంలో ఎన్నికలు వచ్చేనాటికి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌లో రేగిన అసమ్మతి చిచ్చు ఆ పార్టీని దావానలంలా దహించి వేసింది. జలగం కి ప్రధాన అనుచరులు అనుకున్నవారే తుమ్మల చెంతన చేరి ఆయన విజయానికి పూలబాటలు పరిచారు. ఈయనకి 74049(51.55శాతం), జలగం కి 66455(46.26శాతం) రాగా 7594ఓట్ల తేడాతో జలగంమీద విజయం సాధించి రెండోసారి ఎంఎల్ఎ అయ్యారు. తర్వాత 1999 నాటి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పొంగులేటి సుధాకరరెడ్డి గట్టిపోటీ ఇవ్వలేకపోవడంతో, తిరిగి వరుసగా రెండోసారి కూడా నాగేశ్వరరావుకే రాజయోగం దక్కింది. ఈ ఎన్నికలో తుమ్మలకు 87717 (57.33శాతం), సుదాకరరెడ్డి కి 56688(37.05) అంటే ఏకంగా 31వేల29ఓట్ల అత్యధిక అధిక్యంతో కాంగ్రెస్‌మీద విజేతగా నిలిచారు. ఇంక 2004 నాటి ఎన్నికలు. ఇవి అసలు సత్తుపల్లి నియోజకవర్గ జనరల్ స్థానానికే చివరి ఎన్నికలు. కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన జలగం వెంకటరావుకి 89986 ఓట్లు, తుమ్మలకు 80450 ఓట్లు వచ్చాయి. మెజారిటీ 9536. దీంతో సత్తుపల్లిలో జలగం–తుమ్మల ల శకం ముగిసింది. ఆ తరువాత ఖమ్మం–పాలేరు స్థానాల్లో పోటీ చేసినా కూడా కాంగ్రెస్‌కి వ్యతిరేకంగానే పోరాడటాన్ని మనం ఇప్పటిదాకా చూశాం. కానీ ఈరోజున తిరిగి అదేపార్టీలో ఆయన చేరడం కూడా విధి విచిత్రమే. ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఆయన తన రాజకీయ జీవితాన్ని మొదలెట్టారో, చివరికి తిరిగి అదే రాజకీయ పార్టీలో ఇమిడిపోతున్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవతర్‌రెడ్డి హైద్రాబాద్‌లోని తుమ్మల ఇంటికి వెళ్ళి మరీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. చేరిక ఇక లాంఛనమే కావచ్చు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

భద్రాచలం సీఐటీయు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ కార్మికుల సమస్యలపై సిఐటియు యూనియన్ హాస్పిటల్ గేటు ముందు బైఠాయించి ధర్నా చేసి,హాస్పిటల్ సూపరిండెంట్ ముదిగొండ రామకృష్ణకి వినతిపత్రం అందజేశారు. హాస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో.కన్వీనర్ మర్లపాటి రేణుక మాట్లాడుతూ.. హాస్పటల్ వర్కర్స్ మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని, టెండర్‌లో పేర్కొన్న ప్రకారం ప్రతీ కార్మికుడికి 15,600 పిఎఫ్ ఈఎస్ఐ ఫోను మిగతా వేతనం రూ.12,095 ప్రతీ కార్మికులకు రావాల్సి ఉండగా కేవలం ప్రతి కార్మికుడికి రూ.11వేలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, ఇది సరైన పద్ధతి కాదని, సూపరిండెంట్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి కార్మికులకు పూర్తిస్థాయి వేతనం ఇప్పించాలని, లేని పక్షంలో పోరాటం చేస్తామని ఆమె అన్నారు. ధర్నా అనంతరం తదితర సమస్యలపై సూపరిండెంట్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ స్పందిస్తూ కమీషనర్‌తో మాట్లాడి వారం రోజుల్లో వేతనాల మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగరాజు, గుడిపల్లి లక్ష్మీకాంత్, పారెల్లి సంతోష్‌కుమార్, హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఔదార్యం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో మురికి బట్టలతో వున్న ఒక అనాథ( మతిస్థిమితం తప్పిన) వృద్ధుడికి తలకు గాయం వుండటం గమనించిన ఏరియా హాస్పిటల్ సిబ్బంది, అతనికి షేవింగ్ చేసి, స్నానం చేయించి, తల గాయానికి డ్రస్సింగ్ చేసి, మంచి దుస్తులు తొడిగి, కొత్త బెడ్‌షీట్స్ ఇచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డా, యుగంధర్ గారకి, సెక్యూరిటీ గార్డ్స్ వంశీ, నరేంద్ర మరియు మనోజ్, నాగారాజుకి ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణ ప్రముఖులు, మానవతావాదులు మాట్లాడుతూ .. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది చేసిన సేవా కార్యక్రమం ఎనలేనిదని కొనియాడారు. ఇటువంటి సేవలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాలను అందేలా కృషి చేస్తా : డాక్టర్‌తెల్లం



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలం నియోజకవర్గం, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు చుక్కాసుధాకర్ అధ్యక్షతన ప్రతి నెల 1వ తారీకు జరగనున్న కార్మిక శాఖ సమావేశంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం. వెంక్రటావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలు కార్మికులకు అందే విధంగా నా వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. నా గెలుపు కోసం కృషి చేయాలని అభ్యర్థించారు. మళ్లీ వచ్చేది కేసిఆర్ ప్రభుత్వమేనని భద్రాచల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి సిఎం కు కానుకగా ఇవ్వాలని, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ది దిశలో తీసుకువెళ్తానని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు మట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, ఎమ్‌డి. నవాబ్, జాయింట్ సెక్రటరీ బొంబోతుల రాజీవ్, మండల యూత్ అధ్యక్షులు గాడి విజయ్, మండల సెక్రటరీ ఆకుల వెంకట్, కోశాధికారి మాచినేని భాను, ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎస్కే రహీం, పుల్లారావు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో పోషకాహార వారోత్సవాల ర్యాలీ



*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

తల్లాడ నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ హబీబున్నీసా గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాల గురించి వివరించారు. ఆకు కూరలు, పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, టీచర్ రోహిణి, ఆయా సత్యవతి, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## నూతన సొసైటీ వైస్ చైర్మన్‌గా కటికి నరసింహారావు



*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

నూతన సొసైటీ వైస్ చైర్మన్‌గా కటికి నరసింహారావుకు ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిజిస్టర్ కిషోర్ శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు. తల్లాడ సొసైటీలో రేగళ్ళ సత్యం వైస్‌చైర్మన్ పదవికి రాజీనామా చేయగా కటికి నూతన వైస్ చైర్మన్‌గా నామినేషన్ వేయగా సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్లు బలపరచి, ఎన్నికల అధికారి కిషోర్ ఆధ్వర్యంలో కటికి నరసింహారావును వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కంపాటి జమలయ్య, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, రేగళ్ళ సత్యం, దేవేందర్, సిఈఓ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి ఇవ్వాలి

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, చేతివృత్తిదారులకు రూ.1లక్ష, బీసీ బంధు గృహలోక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికి ఇవ్వాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సీపీయం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యంతో పైరవీ కార్లకు, అన్ని విధాల ఆర్థికంగా ఉన్న, వారి అనుచరులే అవి కాజేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ప్రవేశపెట్టామని చెపుతున్న ప్రభుత్వం, పేదలకు అందించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం నివారించి రాజకీయాలకు అతీతంగా సంబంధిత అధికారులతో, గ్రామాలలోని పేదలకు గుర్తించి గ్రామప్రజల సమక్షంలో గ్రామ సభలలో ఎంపిక చేసి, ఎలాంటి షరతులు లేకుండా వారికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాలలో అనేక మంది ప్రభుత్వం ప్రకటించిన, గృహలక్ష్మి పథకం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, ఎం.బీరయ్య, ఎం.మల్లయ్య, గవ్వల ఐలయ్య, కందారపు సోమయ్య, జీ.సైదులు, రాగిరి లింగయ్య, రంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అడవి నరికిన వ్యక్తిపై కేసు నమోదు



*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 01*

మండల పరిధిలోని దుగినేపల్లి బీట్ ఏరియా రిజర్వు ఫారెస్ట్ భీమవరం కంపార్టుమెంట్ నెంబర్ 42లో సపావత్ వెంకన్న అడవిలో చెట్లు నరుకుతుండగా గమనించిన అటవీ శాఖ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి అటవీశాఖ కార్యాలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఎఫ్ఆర్ఓ తేజస్వి మాట్లాడుతూ అనుమతులు లేకుండా అడవిని శుభ్రం చేస్తుండడంతో ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్టు కింద నిందితుడు నిందితుడు వెంకన్నపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్డు మణుగూరుకు తరలించామని తేజస్విని తెలిపారు. ఎవరైనా అటవీ శాఖ సంబంధించిన భూములను అక్రమించాలని చూస్తే అటవీ హక్కుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎఫ్ఆర్ఓ తేజస్వి హెచ్చరించారు.

## విధులకు ఆటంకం కలిగించారని పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎండీ ముజాహిద్ పాషా తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పంచాయతీలోని ఇంటి నంబర్ 6-148, 6-149లో నివసిస్తున్న పోరెటి సత్యవతి గోపాలరెడ్డిలు తమ పాత ఇంటి నిర్మాణాలు తొలగించుకొని పంచాయతీ అనుమతులు లేకుండా భారీ ఇంటి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా నోటీసులను తీసుకొని ఖాతరు చేయలేదు. అదే విధంగా కార్యదర్శి అయిన తనపై దుర్భాషలాడుతూ పంచాయతీ రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆ ఫిర్యాదులో కోరారు.

## మద్దులపల్లిలో నా మట్టి...నా దేశం



*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నా మట్టి...న దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాది అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మట్టిని సేకరించారు. దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు కావడం కొరకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జాలే శ్రీనుయాదవ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

***మోటకొండూర్, ప్రభాతవార్త :*** మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన కందుల వీరయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబసభ్యులు, అతని కుమారులు ఐలయ్య, యాదగిరి, శ్రీనివాస్‌లను సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.




## గంగోలు డబుల్‌బెడ్‌రూం ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**-దుమ్ముగూడెం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన సీపీయం నాయకులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు గ్రామంలో నివాసం ఉంటున్న డబుల్‌బెడ్‌రూం ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీయం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ఎంపీడీవో జి.ముత్యాలరావుకు శుక్రవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్‌లు మాట్లాడుతూ .. డబుల్‌బెడ్‌రూం ఇండ్లలోని ప్రజలు మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం తదితర మౌళిక సమస్యలను ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు స్పందించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో ఉంటున్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. వీధిలైట్లు ఎలగడం లేదని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వర్షానికి కురుస్తున్నాయని, రహదారి సౌకర్యాలు లేక బురదలోనే తిరుగుతూ అనారోగ్యం పాలవుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, కే.రామచిట్టి, వెంకటేశ్వర్లు, ఏ.భీమయ్య, ఏ.శ్రీనివాసరావు, కే.చెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం టీచర్‌ను నియమించాలి : సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

జీపిఎంఎస్ రాజుపేట స్కూల్లో ఇంగ్లీష్ మీడియం బోధించడానికి ఇంగ్లీష్ మీడియం టీచర్‌ను నియమించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం 16వ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట జీపిఎంఎస్ స్కూల్ నందు సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ స్కూల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతులు నడుస్తున్నాయని 51 మంది విద్యార్థులు చదువుతున్నారని ఒక హెడ్మాస్టర్, ఇద్దరు ఎస్జిటి టీచర్లు మాత్రమే ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఈ పాఠశాలను మోడల్ స్కూల్‌గా గుర్తించి నిర్వహిస్తున్నప్పటికి ఇంగ్లీష్ టీచర్‌ను నియమించలేదని వెంటనే ఇంగ్లీష్ మీడియం టీచర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఇంగ్లీష్ మీడియం టీచర్ లేకుండా మోడల్ స్కూల్‌గా గుర్తిస్తే ప్రయోజనం ఏమిటి అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్కూల్ పిల్లలకు మధ్యహ్న భోజనం పెడుతున్న వారికి గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని వేతనాలు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జోన్ కన్వీనర్ నాదెళ్ల లీలావతి శాఖ కార్యదర్శి కాకా రమణ సభ్యులు గుమ్మడి స్వరూప కాకా చుక్కమ్మ పాల్గొన్నారు.



# అవకాశ వాదులను ఓడించండి

**-అభివృద్ధి కోసం సీపీయంను గెలిపించండి**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు**

చర్ల, ప్రభాతవార్త :




పదవుల కోసం డబ్బుకు అమ్ముడుపోయి చొక్కాలు మార్చినంత సులువుగా రాజకీయ పార్టీలు మార్చే అవకాశవాదులను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో ఓడించాలని నియోజకవర్గ ప్రజలకు సీపీయం పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని, నిరంతరం ప్రజా సమస్యలపైన పోరాడుతూ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నీతి నిజాయతీగా పనిచేస్తున్న సీపీయం పార్టీని రానున్న ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి గెలిపించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. సీపీయం మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు అధ్యక్షతన సీపీయం చర్ల మండల కమిటీ సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కేంద్ర బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసగా ధరల పెరుగుదల నిరుద్యోగం ప్రభుత్వ రంగం సంస్థల ప్రైవేటీకరణ అవినీతి తదితర విషయాలపై సెప్టెంబర్1వ తేదీ నుండి 7వ తేదీ వరకు గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని 7వ తేదీ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. వైద్య సౌకర్యాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించింది. భద్రాచలం నియోజకవర్గంలో సాగునీటి వనరుల పుష్కలంగా ఉన్నప్పటికి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అవసరమైన చిన్న మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించావాలేదని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడంలో ఖాళీగా ఉన్న వైద్యులు వైద్య సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బు కోసం పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తుల వల్ల నియోజకవర్గ అభివృద్ధి తీవ్ర నష్టం కలుగుతుందని, అటువంటి వారికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజా సమస్యలపై కృషి చేసే సీపీయం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, బీ.రమేష్, మండల నాయకులు బంధాల చంటి, తాటి నాగమణి, తాండూరి కృష్ణ, పామర్రు బాలాజీ, సత్రంపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## 4వ తేదీ నుండి శ్రీమద్భాగవత సప్తాహమహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు శ్రీమద్భాగవత సప్తాహమును అత్యంత వైభవంగా నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మహోత్సవాల రోజులలో చిత్రకూట మండలంలో నిర్వహించే వైదిక కార్యక్రమాల గురించి వివరించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీమద్భాగవత పారాయణం భాగవత దశమ స్కంద హవనము, సాయంత్రం 5.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీమద్భాగవత ప్రవచన కార్యక్రమాలు నిర్వహించబడునని పేర్కొన్నారు. కావున భక్తులు ఈ కార్యక్రమాల నందు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆకాంక్షించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు.

## సిపిఎస్ విధానం రద్దు పరచి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలి

**-జేసీకు వినతిపత్రం సమర్పించిన ఉపాధ్యాయులు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



పీఆర్‌టీయు టీఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరావు, బి.రవి, ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్న కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని సిపిఎస్ రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని చెప్పి డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర సంఘ పిలుపుమేరకు భద్రాద్రికొత్తగూడెం 23 మండలాల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై, పెన్షన్ విగ్రహ దినంగా అభివర్ణిస్తూ నిరసన తెలిపి, ఆ మండలాల తహసీల్దార్‌లకు మెమోరాండం అందించడం జరిగింది. జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశ్వరావు, బి.రవి సిపిసి విధానం రద్దుపరవాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు నిరసన తెలుపుతూ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి.నరసయ్య, బాధ్యులు అల్లపల్లి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారందరికి ఉద్యోగ భద్రత కల్పించాలి

చర్ల, ప్రభాతవార్త :

విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ పిలుపు మేరకు సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా కార్యాలయం నందు మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో.ఆర్డినేటర్స్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు, ఐఈఆర్పీలు, మెస్సెంజర్లు, పార్ట్‌టైం ఇన్స్‌ట్రక్టర్లు, కేజీబీవీ, యూఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్‌లు, సీఆర్టీలు, పీఈటీలు, ఏఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్‌లు, ఒకేషనల్ ఇన్స్‌ట్రక్టర్స్, వంట మనుషులు, వాచ్‌మెన్‌లు, అటెండర్లు, కేజీబీవీ టైప్ -4 (మోడల్ స్కూల్ హాస్టల్)లలో కేర్ టేకర్, ఏఎన్ఎం, వంట మనుషులు, నైట్ వాచ్‌మెన్‌లు పనిచేస్తున్నారని, డీపీవో స్థాయిలో ఏపీవో, సిస్టమ్ ఎనలిస్ట్, డీఎల్ఎంఎ, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్‌గా వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని వీరందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని మినిమం టైమ్ స్కేల్‌తో పాటు సమగ్ర శిక్షా, కేజీబీవీ యూఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులందరికి మినిమం టైం స్కేల్‌ను (కనీస వేతనం) అమలు చేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలని (హెల్త్ కార్డులు సౌకర్యం కల్పించాలని), విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని కోరుతూ అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శుక్రవారం కాంట్రాక్ట్ ఉద్యోగులు నల్ల రిబ్బన్‌లు ధరించి విధులకు హాజరయ్యారు. బి.రాజు, ఎస్.సుధాకర్, వి.నరేష్, కే.రామకృష్ణ, జి.శ్రీలత, ఐ.రాజశేఖర్, పాపారావు, ఉన్నారు.




# ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## - వాగ్ధానాలను అమలుచేయాలని తెదేపా ధర్నా



*మధిర, సెప్టెంబర్1 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో వైఫల్యం చెందిందని తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు విమర్శించారు. ఈమేరకు ఆయనతో పాటు పార్టీ నాయకులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందచేసారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అమలుచేయడంలో సిఎం కెసిఆర్ విఫలం చెందాడన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు భృతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు తదితరహామీలు ఎండమావులుగానే మిగిలాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23లక్షలకు పైగా అర్హులైన లబ్దిదారులు డబుల్‌బెడ్‌రూం లకోసం దరకాస్తులు చేసుకున్నారని, ఇప్పటివరకు ప్రభుత్వం దీనిలో10శాతం కూడా నిర్మాణాలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీని విస్మరించి అమలు సాధ్యంకాదని గుర్తించిన కెసిఆర్ గృహలక్ష్మి పేరుతో మరోకొత్త పథకాన్ని తెరమీదకు తెచ్చారన్నారు. దీనికి దరకాస్తు చేసుకోవడానికి మూడురోజులే సమయాన్ని ఇవ్వడం ద్వారా ప్రభుత్వం పేదవర్గాలను మరోమారు భ్రమల్లో ఉంచేందుకు సిద్ధమైందని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాలుగన్నరేళ్ళు అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఎం రైతు రుణమాఫిని చేస్తున్నట్లు ప్రకటించడం, ఆప్రకటన అమలుకు నేటివరకు పారదర్శకత లేకపోవడం బిఆర్ఎస్ పాలనతీరుకు నిదర్శనమన్నారు. రైతులు ఇప్పటికే వేలరూపాయలు అప్పులకు వడ్డీలు చెల్లించారని, ప్రభుత్వం ఇచ్చే మాఫీ కేవలం వడ్డీలకే చాలదన్నారు. ప్రజలను మభ్యపెట్టి గారడి మాటలతో అమలుకాని హామీలను ఇస్తూ దొరలపాలనను కొనసాగించిన కెసిఆర్ మరో మారు అధికారం కోసం కొత్త పథకాలను అమలుచేస్తామంటూ ప్రజలకు మాయలమరాటి మాటల హామీలను ఇచ్చేందుకు సిద్ధమయ్యాడని, ఈమాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు హనుమంతరావు విన్నవించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబు, వేమూరి సునీల్, సీనియర్ నాయకులు పాశంరామనాథం, కోటేశ్వరరావు, యడవల్లి నాగభూషణం, ఆశీర్వాదం, సురేష్, జమ్ములకోటేశ్వరరావు, అనుమోలుసతీష్, యర్రం వెంకటకృష్ణ తదితరులున్నారు.

# ఇది రోడ్డా.. డంపింగ్ యార్డా..?

*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 01*

మండల కేంద్రంలోని వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి డంపింగ్ యార్డులా దర్శనమిస్తుంది. ఇది రోడ్డా.. డంపింగ్ యార్డా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఈ వ్యర్థాలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రజలు రోడ్లమీద రాకపోకలు సాగిస్తుండగా డంపింగ్ వల్ల దుర్వాసన వెదజల్లుతోంది. ఇక్కడ చెత్త పేరుకు పోతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవు. వ్యర్థాల వల్ల ప్రజలకు ఎటువంటి రోగాలు రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఊరికి దూరంగా డంపింగ్ యార్డులు నిర్మించింది. కాని మండల కేంద్రంలో ఇందుకు విరుద్దంగా కృష్ణ వైన్ సమీపంలో ప్రధాన రహదారులను కొందరు వ్యక్తులు డంపింగ్ యార్డులుగా మార్చేస్తున్నారు.



ప్రయివేటు వ్యక్తులు సైతం ఇంటి నిర్మాణ వ్యర్థాలు, కొబ్బరి బొండాల వ్యాపారులు, పాడైన కూరగాయలు, పగిలిన సీసాలు, చికెన్ సెంటర్ వ్యాపారులు కోళ్ల వ్యర్థాలు, ఇలా అనేక రకాల వ్యర్థాలు ఈ ప్రధాన రహదారిపై పడేస్తున్నారు. దీంతో వాహనదారులు, ఆ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులు ఆ రహదారి గుండా వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆ గాలి పీల్చి రోగాల పాలవుతున్నామని రైతులు వాపోతున్నారు.

వర్షం వచ్చినపుడు వ్యర్థాలు తడిసి ఊపిరి పీల్చలేనంత కంపు కొడుతుందని వారు వాపోతున్నారు. రోడ్ల వెంబడి వ్యర్థాలు వేయడం వల్ల రోడ్డు కుచించుకుపోయి వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుంది.

ఈ సమస్యను సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రహదారులను డంపింగ్ యార్డులుగా మారుస్తున్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# మారుమూల ప్రాంతాలకు రోడ్లు బిఆర్ఎస్‌తోనే సాధ్యం : రేగా

*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 01*

నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు ఏర్పాటు చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండలంలోని రేగా శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వ జగ్గారం, పాండురంగాపురం, జానంపేట, చెగార్శల, టి.కొత్తగూడెం, దుగినేపల్లి, పినపాక పంచాయతీల పరిధిలోని ఎస్‌డిఎఫ్ నిధులతో 9కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. పలు గ్రామ పంచాయతీలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు సతీస్ రెడ్డి, ఆత్మ కమిటీ



చైర్మెన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, ఎంపిటీసీలు, సర్పంచులు, ప్రజప్రతినిధులు, పార్టీ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## అమృత పార్థిదేహానికి నారాయణరెడ్డి నివాళులు

***వలిగొండ, ప్రభాతవార్త :*** భువనగిరి పట్టణానికి చెందిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుందారపు క్రిష్ణాచారి సతీమణి అమృత అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి క్రిష్ణాచారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. అమృతపార్థివదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



*మధిరటౌన్, సెప్టెంబర్1 ప్రభాతవార్త*

మధిర ఎమ్మెల్యే సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.18.600ల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును శుక్రవారం పట్టణానికి చెందిన లబ్దిదారురాలు వి.జయలక్ష్మికి మండలకాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అందచేసారు. నాయకులు నిడమానూరువంశీకృష్ణ, దారాబాలరాజు, షేక్‌జహంగీర్, కోటచంటి తదితరులున్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

*మధిర, సెప్టెంబర్1 ప్రభాతవార్త*



శ్రావణమాస పర్వదినాలలో బాగంగా శుక్రవారం మధిరలో వేంచేసి ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆలయ అర్చకులు శేషాచార్యులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఆలయంలో ప్రతిరోజుల పూజలలో బాగంగా నిర్వహించే కార్యక్రమాలతో పాటు భక్తులు పెద్దఎత్తున శుక్రవార పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం వివిధ దీపాలతో 18మెట్ల దీపాలను అలంకరించడం, అమ్మవారికి ప్రత్యేక పూజలతో అభిషేకం అలంకరణ చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అలయకమిటి అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో కమిటి సభ్యులు ఏర్పాట్లుచేసారు. భక్తులకు తీర్థప్రసాద వితరణను చేపట్టారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

*ప్రభాతవార్త పినపాక*



విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జెఏసి పిలుపు మేరకు సమగ్ర శిక్షా ప్రాజెక్టు జిల్లా కార్యాలయం మండల, పాఠశాల స్థాయిలో పని చేస్తున్న వివిధ రకాల కాంట్రాక్టు ఉద్యోగుల శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం పినపాక తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంప్లెక్స్ పాఠశాల కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్సు, కస్టర్ రిసోర్సు పర్సన్లు, ఐఈఆర్పీలు, మెసేంజర్లు, పార్టుటైం, ఇన్సక్టర్లు, కెజీబివి, యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పిఇడి, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్స్‌క్టర్స్, వంట మనుషులు, వాచ్‌మ్మెన్లు, అటెంటర్లు, అదేవిధంగా కెజీబివి టైప్ 4 (మోడల్ స్కూల్, హాస్టల్‌లలో కేర్ టేకర్, ఎఎన్ఎం, వంట మనుషు, నైట్ వాచ్‌విమెన్‌లు పని చేస్తున్నారని వారిని గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిపిఓ స్థాయిలో ఎపిఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎల్ఎంఎ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్‌గా వివిధ స్థాయిలో పని చేస్తున్నారని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస స్కేల్‌తో పాటు సమగ్ర శిక్షా కెజిబివి యుఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్దీకరించాలన్నారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న మహిళలకు 180 రోజులు ప్రసూతి సెలవుల ఇవ్వాలన్నారు. గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్ట్ సిబ్బంది నల్లరిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు, ముకేష్, గిరిబాబు, పాపారావు, ఎంఐఎస్‌లు మాధురి, గురవయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.




## గుండెపుడి పాఠశాలలో టీవీ చోరీ

### - వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన

*జూలూరుపాడు, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గుండెపుడి ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీవీ గురువారం రాత్రి చోరీకి గురైంది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించేందుకు టీవీని ఏర్పాటు చేశారు. దీనిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఇదిలా ఉండగా మండలంలో గత రెండు నెలల్లో పడమటి నర్సాపురంలో వరుస చోరీలు జరిగాయి. ఆగస్టు నెలలో ఇంటి ముందు నిలిపి ఉంచిన రెండు బుల్లెట్ బైక్‌లను అపహరించుకొని వెళ్లిపోయారు. కాగా గత నెలలో పురుగుమందుల వ్యాపారిని బెదిరించి రూ.15 లక్షల విలువైన బంగారు వస్తువులు రూ.15 లక్షలు నగదును దోచుకెళ్లారు. వీటిపై పోలీసులు విచారణ చేపట్టారు. పాఠశాల ఉపాధ్యాయుల ఫిర్యాదు మేరకు ఏఎస్సై తిరుపతిరావు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ఎనిమిది మంది మట్కారాయుళ్ల అరెస్టు

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



మట్కా ఆడుతున్న ఎనిమిది మందిని కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కూలీలైన్‌లో ఉమ్మళ్ల దుర్గాప్రసాద్ ఇంటి వద్ద ఆడుతున్నట్లు తెలియడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఉమ్మళ్ల దుర్గాప్రసాద్, పందిరి గంగాధర్, దుండి సతీష్‌బాబు, తాటికొండ రాజు, బానోత్ మాన్‌సింగ్, చిందం జంపయ్య, శ్రీరాముల రమేష్, ఆకునూరి ఉపేందర్‌లను అరెస్టు చేసి వీరి వద్ద నుంచి 8 మొబైల్ ఫోన్‌లు, నగదు రూ.10,800 పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. మట్కా జూదాన్ని గంజిబాబు, గంజి ప్రవీణ్‌లు ఆడిస్తున్నారని ప్రస్తుతం వీరిద్దరు పరీరాలో ఉన్నారు. వారిపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో సీఐ మురళీ, సిబ్బంది రాజు, చిరంజీవి, మురళీ, నరసింహారావులు పాల్గొన్నారు.

## ఆశీర్వాదం విగ్రహ ప్రతిష్ట కోసం సమావేశం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పట్టణ 1969 ఉద్యమ కారుల సమావేశాన్ని ఈ నెల 3వ తేదీన ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలు జరిపేందుకు, ఆశీర్వాదం విగ్రహ ప్రతిష్ట కోసం చర్చించనున్నట్లు నిర్వాహకులు కేజీఎస్ మాథ్యూస్, తిమ్మిరి హరిగోపాల్‌లు తెలిపారు. కమల్‌ఖాన్ పేరున ఒక వీధికి నామకరణం చేసేందుకు శుక్రవారం ముందస్తు సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యమకారులు, అభిమానులు ఆదివారం ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న పూస రాజయ్య ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఉంటుందని, ఉద్యమకారుల అభిప్రాయం అందజేయాలని కోరారు.

# రసాబాసగా మండల సర్వసభ్య సమావేశం

*ములకలపల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*




మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం రసాబాసగా మారింది. శుక్రవారం ఎంపీపీ మట్ల నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి మండలంలో 22 శాఖల అధికారులే తమ ప్రగతి నివేదికలను సమర్పించారు. 27 శాఖలకు 22 శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావడం పట్ల ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రగతి నివేదికలను సమర్పించే సమయంలో అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అటవీశాఖ రేంజర్ గైర్హాజరు కావడంతో ఆయన స్థానంలో డీఆర్‌వో రాము హాజరుకావడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ డీఈ గఫూర్ సమాధానంపై ఎంపీపీ సైతం ఆగ్రహించారు. ఇక పంచాయతీరాజ్, ఆరోగ్య, ఆర్అండ్‌బీ శాఖల అధికారుల తీరుపై కోఆప్షన్ సభ్యులు జబ్బార్, వైస్ ఎంపీపీ పుల్లారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున ఆగ్రహించి పనితీరు మార్చుకోవాలని, మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానీయొద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ పుల్లారావులతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన సీఎంవోకు సన్మానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



నూతనంగా సీఎంవోగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా డాక్టర్ సుజాతను టీబీజీకేఎస్ నాయకులు అభినందించారు. అలాగే నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏసీఎంవో డాక్టర్ విక్టర్ వందనం, డీవైసీఎంవోగా బాధ్యతలు చేపట్టిన సునీలకు శాలువ కప్పి సత్కరించారు. సింగరేణి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని, కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, జేబీ మోహన్, నిమ్మల రాజేశ్వరరావు, రామ లక్ష్మణ్‌రెడ్డి, గౌస్, హీరాలాల్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, నాగిరెడ్డి,సామంతుల శంకర్, మల్లికార్జున్,పోచం శ్రీనివాస్, రహీం, అశోక్, భరత్, రవీందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న అంగన్‌వాడీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త సమ్మె

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, అదనపు పనిభారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మెపై జిల్లా అదనపు కలెక్టర్, డీడబ్ల్యూవోలకు సమ్మె నోటీసులను సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్, నరాటి ప్రసాద్, దొడ్డ రవికుమార్, వెంకటరమణ, గోనె మణి, కళావతి, అరుణ, రాజ్యలక్ష్మి, రమ్య, శ్రీలత, రూపాదేవి, భవాని, కమల, సుజాత, సరోజ, హేమ, ప్రమీల, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సూపర్‌బజార్ ఎండీకి సన్మానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏజీఎం పర్సనల్‌గా విధులు నిర్వహిస్తూ సూపర్‌బజార్ ఎండీగా సామ్యూల్ సుధాకర్ పదోన్నతిపై వెళ్తున్న సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో వీడ్కోలు, సన్మాన సభ సమావేశం నిర్వహించారు. ఇంచార్జి ఏజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్‌లు పాల్గొని శాలువ కప్పి సత్కరించి మాట్లాడారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు టర్మినల్ బెనిఫిట్స్, త్వరగా వచ్చేలా శ్రద్ధ తీసుకొని వారు సహాయ సహకారాలు అందించారని, ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు ఇవ్వడంలో కృషి చేశారని, ఏరియాలో జరిగిన ప్రతీ ఈవెంట్స్‌ను సక్సెస్‌గా ముందుండి నడిపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, సుద్దాల నర్సింగం, నటరాజ్, మధుసూధనా చారీ, గద్దె మురళీకృష్ణ, బాలేరు, సంజయ్, వినీల్, పొదిల శ్రీనివాసరావు, మోహన్‌రెడ్డి, విప్లవ్, గోపు కుమార్ స్వామి, రాజేశ్వరరావు, కేశవరెడ్డి, నిమ్మల రాజేశ్వరరావు, భీముడు, రవీందర్, గజ్జి శ్రీనివాస్, వెజ్జాల శ్రీనివాస్, గౌస్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆలయ హుండీ లెక్కింపు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో అందరి సమక్షంలో హుండీలు విప్పి లెక్కించడం జరుగుతుందని చెప్పారు.

## 11 వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :*

11 వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లించాలని కోరుతూ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని గనులు, డిపార్టుమెంట్‌ల్లో డిమాండ్ బ్యాడ్జీలు ధరించి నిరసన ఆందోళన నిర్వహించారు, ఈ సందర్భంగా ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ మాట్లాడుతూ ఈ నెల 5న జీఎం ఆఫీస్ వద్ద ధర్నా, 8న జీఎం ఆఫీస్ వద్ద నిరహారదీక్ష నిర్వహించనున్నట్లు, సమస్య పరిష్కారం అయ్యే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గనులు, డిపార్టు మెంట్‌ల ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవాలో సమస్యలు పరిష్కరించాలి

**-నిర్వాహకులకు న్యాయం చేయాలని తహశీల్దార్‌కు వినతి**



ములకలపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని మీ సేవా నిర్వాహకులు తమ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు గత కొన్ని సంవత్సరాలుగా మీసేవా కమీషన్లు పెంచడంలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో మీసేవా నిర్వహణ కష్టంగా ఉందని, ఇప్పుడు మీసేవా 2.0 అని అంతా సిటిజన్ ఫేవరెట్‌గా సర్వీసులు ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీసేవాలో సమస్యలు ఎక్కువగా సర్వీసులు తీసేయడం జరిగిందని, దీనివల్ల మీసేవా నిర్వాహకులు సర్వీసులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కరెంటు బిల్లులు, ఇంటర్నెట్ ఖర్చులు, రూమ్‌రెంట్‌లు కట్టలేక ఆర్థికంగా జీవితం భారమైందని ఆరోపించారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మీ సేవా నిర్వాహకులుగా మండల, జిల్లా కేంద్రాల్లో అధికారులకు వినతులు సమర్పించామని, మా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో నిర్వాహకులు జగన్నాథం, పోతుగంటి క్రాంతి, సురేష్, శ్యామ్, పాయం నర్సింహారావులు ఉన్నారు.




## చంద్రుగొండలో పోషకాహార ర్యాలీ

చంద్రుగొండ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:



ఐసీడీఎస్ చంద్రుగొండ ప్రాజెక్టు పరిధిలో పోషకాహార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సరైన పోషణ ఆరోగ్య తెలంగాణపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇంటింటా పోషణ సంబురాలను ఉద్దేశించి సీడీపీవో నిర్మలా జ్యోతి మాట్లాడుతూ... సరైన పోషకాలు కలిగి ఉన్న సమతుల ఆహారం ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గర్భిణీ, బాలింతలు, పిల్లలు సమతుల ఆహారం, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాణి, శకుంతల, అరుణ, లక్ష్మీ, సుజాత, నాగమణి, పోషణ అభియాన్ కో ఆరినడనేటర్ రాజ్యలక్ష్మీ, ఎల్‌డీసీ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మండలంలో తూము చౌదరి విస్తృత పర్యటన

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళీలు శుక్రవారం ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర పార్టీ మ్యానిఫెస్టోను అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని హస్తగతం చేయడానికి తెలంగాణ ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతా నాగమణి, పూనెం శ్రీనివాస్, తాండ్ర నాగబాబు, తాటి బాలకృష్ణ, తాటి విజయ్, దినేష్, నాగలక్ష్మీ, పాపమ్మ, ఉప్పల హేమంత్, సరిత, కవిత, మాధవి, చింతా రమేష్, మైనార్టీ నాయకులు ఆయుబ్ ఖాన్, క్రిస్టోఫర్, దేవరగట్ల ప్రసాద్, జక్కపల్లి ప్రసాద్, బ్యాండ్ వెంకట్, పీఎస్ రెడ్డి, దుర్గారాశి సతీష్, సూరిబాబు, కృష్ణ, వెంకటేష్, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పట్టణ ప్రముఖుడు నాదెండ్ల మృతి

పాల్వంచ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:





పాల్వంచ పట్టణంలో గత 45 సంవత్సరాలుగా అనేక రంగాల్లో పాల్గొని ఆయా రంగాలను అభివృద్ధి పథం వైపు నడిపించిన పట్టణ ప్రముఖుడు నాదెండ్ల వెంకటేశ్వరరావు అలియాస్ నవత (78) శుక్రవారం ఉదయం 10 గంటలకు మృతి చెందారు. నాదెండ్ల వెంకటేశ్వరరావు మృతికి పాల్వంచ ప్రజలకు ప్రసిద్ధి. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మల్లారం గ్రామానికి చెందిన నాదెండ్ల 1970 సంవత్సరంలో పాల్వంచకు వచ్చి స్థిరపడానడరు. వ్యాపార రంగంలో ఉన్న తాను పాల్వంచలో వర్తకులందరినీ ఏకం చేసి వరనతక సంఘం కమిటీని స్థాపించారు. వరనతక సంఘ భవన నిర్మాణంలో నాదెండ్ల ప్రధాన పాత్ర. ఈ విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## సమగ్ర శిక్ష, కేజీబీవీ యూఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేయాలి

ములకలపల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :



సమగ్ర శిక్ష, కేజీబీవీ యూఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఆయా శాఖల్లో పనిచేసే సిబ్బంది శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమమ్ టైం స్కేల్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 108 రోజుల ప్రసూతి సెలవులు, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, నగదు రహిత వైద్యసదుపాయం, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని మండల వనరుల కేంద్రం వద్ద నిరసన తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులందరూ నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. నిరసన తెలిపిన వారిలో వివిధ శాఖలకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులు, జేఏసీ నాయకులు ప్రవీణ్‌కుమార్, నరాటి శ్రీను, దశరాజు, బాబూరావు, శైలజ, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో ప్రత్యేక పూజలు

ములకలపల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ములకలపల్లిలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని వరమహాలక్ష్మి పూజాక్రతువును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ శెనగపాటి మెహరామణి హాజరై పూజల్లో పాల్గొన్నారు. 50 మంది ముత్తైదువులతో పూజాక్రతువును క్లబ్ బాధ్యులు నిర్వహించి వారికి కుంకుమభరణిలను కానుకగా అందజేశారు. పూజల అనంతరం శిశుమందిర్ ఆవరణలో క్లబ్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు రేపాక ప్రసాదరావు, ఎండీ.రంజాన్, సభ్యులు అనంతుల మహేష్, సురేష్‌శర్మ, శిశుమందిర్ ప్రధాన ఆచార్యులు కుంజా జగన్, పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

## సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

చంద్రుగొండ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:



విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర జిల్లా జేఏసీ పిలుపు మేరకు చంద్రుగొండ మండల విద్యాశాఖ కార్యాలయంలో కేజీబీవీ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, సీఆర్‌పీ ఎంఐఎస్, సీసీవో, మెసెంజర్ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ సేవ్యా మాట్లాడుతూ... విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉదోనయగులకు అన్ని అర్హతలు ఉన్నా ఎంఎ బీఈడీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు అర్హతలు సాధించి ఉన్న అభ్యర్థులను రూలాఫ్ రిజర్వేషన్ రోస్టర్ మెరిట్ డీఎస్సీ డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా తమను నియమించడం జరిగిందని, నాటి నుంచి నేటి వరకు తక్కువ వేతనంతో చాలీచాలని జీతంతో బతుకు బండిని నెట్టుకొస్తున్నామని, సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలలో భాగంగా తమను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శ్రీను, శిరీష, నాగమణి, వెంకటరమణ, సునీత, స్వాతి, సుజాత, దివ్యభారతి, సరళ, లక్ష్మీ, విమల, కల, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పది అడుగుల కొండచిలువ ప్రత్యక్షం

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు గౌతమ్‌నగర్‌లో పది అడుగుల కొండచిలువను శుక్రవారం స్థానిక యువకులు పట్టుకున్నారు. హాసన్ తన స్నేహితులతో కలిసి ఈ కొండ చిలువను ఫారెస్టు అధికారులకు అప్పగించారు. అటవీ ప్రాంతంలో దీనిని వదిలేయనున్నట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. కొండచిలువను రెస్క్యూ చేసిన వారిలో యువకులు దావూద్, ఫారీద్, హజీమ్, ఫారెస్టు సిబ్బంది ఉన్నారు.



## సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు..

# జాతీయ పోషకాహార వారోత్సవాలు

**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



ప్రస్తుత జనజీవనంలో మనిషి మానసిక స్థితిని ఎక్కువగా ఉపయోగిస్తూ, శారీరక శ్రమ తక్కువ చేయడం, సరైన పోషకాహారలోపంవల్ల పాస్ట్‌ఫుడ్స్ వల్ల మనిషి అనేక వ్యాధులకు లోనవుతున్నాడు. ప్రస్తుత కాలంలో శిశు మరణాలు, గర్భిణుల మరణాలు డయాబెటిక్స్ (మధుమేహం), రక్తపోటు, క్యాన్సర్, గ్యాస్ట్రైటిస్ వంటి వ్యాధులు ఎక్కువగా కనబడుతున్నాయి. ముఖ్యంగా దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు, పోషకాహార లోపానికి గురైనప్పుడు ఎటువంటి పోషకాహారంం తీసుకోవాలో అందరూ తెలుసుకోవడం చాలా అవసరం.కాని మనలో చాలామందికి దీనిగురించి సరైన అవగాహన లేదు.ముఖ్యంగా గర్భిణీస్త్రీలు పోషకాహారం విషయంలో సరైనశ్రద్ధ వహించకపోతే వారికి పుట్టే బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడంవల్ల తరచూ అనారోగ్యాలకు, లోప పోషణకు గురయ్యే అవకాశం ఉంది. అలాగే బాలింతలకుకూడా పోషకాహారం చాలా అవసరం. ప్రస్తుత మనదేశం 50శాతం పిల్లల్లో పోషణతోనూ, 50శాతం గర్భిణీస్త్రీలు రక్త హీనతతోను బాధపడుతున్నారు.ఎందుకు ఇలా జరుగుతుందనేది ప్రతిఒక్కరు గమనించాల్సిన సమయం ఆసన్నమైంది. 'పోషకాహార వారోత్సవాలు' సందర్భంగా న్యూట్రిషనిస్ట్ ఎర్కొంటూ దీనిని ముఖ్యంగా సమతుల పోషకాహారం, వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, మంచినీరు ఇవన్నీ సరిగా ఉన్నట్లయితే పోషకాహార లోపాలు నివారించవచ్చని తెలిపారు.

### పోషకాహారమంటే ఏమిటి?

ఐదురకాల ఆహార గ్రూప్స్ కలిగిఉన్న పదార్థాలు అవి 1.ధాన్యాలు, 2.పప్పులు, గింజలు 3.పాలు,పాల ఉత్పత్తులు, 4.ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, 5.కొవ్వు, పంచదార. మాంసాహారాలు చేపన్, చికెన్, మటన్ (వీటిలో కూడా అన్నిరకాల గ్రూప్‌లను కలిగి ఉంటాయి). ముఖ్యంగా ఇది పిండిపదార్థాలు, మాంసకృత్తులు, క్రొవ్వులు, కనిజలవణాలు మిటమిన్‌గా ఉంటాయి.

### పోషకాహార లోపాలు ఎందుకు వస్తాయి

ముఖ్యంగా పేదవర్గ ప్రజల్లో మాంసకృత్తులు, శక్తిలోప పోషణ (పి.ఇ.ఎమ్) విటమిన్-ఎ లోపం, ఇనుము ధాతులోపం వల్ల ఏర్పడే రక్తహీనత, అయోడిన్ లోప సంబంధ జబ్బులు, విటమిన్-బి కాంప్లెక్స్ లోపాలు, తరచూ ఎదురయ్యే పోషణ సమస్యలు.ఆహారము, పోషకాలను తగినంత పరిమాణంలో గ్రహించకపోవడం, అసమతుల అహారాన్ని తీసుకొనడం, ఆహారం, పోషణ విషయంలో మనకు ఆదుర్దా కలిగించే ప్రధానాంశాలు. భారతదేశంలో ప్రజారోగ్య రీత్యా ముఖ్యమైన పోషణ సమస్యలు, తక్కువ బరువుతో శిశువుల పుట్టుక, ఐదేళ్లలోపు పిల్లల్లో మాంసకృత్తులు, శక్తిలోప పోషణ, పెద్దల్లో దీర్ఘకాల శక్తిలోపం, సూక్ష్మపోషకాల లోపం, ఆహార సంబంధమైన అంటువ్యాధులు కాని రుగ్మతలు. జనాభా యొక్క విపరీతమైన పెరుగుదల, మార్పులు, పట్టణీకరణ, సాంప్రదాయ అలవాట్లతో క్రొత్త_పోకడలు ఇవన్నీ కొన్ని అవాంచనీయమైన ఆహారపు అలవాట్లకు, తద్వారా ఆహార సంబంధ దీర్ఘకాల రోగాలకు దారితీస్తున్నాయి.

అన్నివయస్సు వర్గాల ప్రజల్లోను, ముఖ్యంగా లోప పోషణకు గురయ్యే శిశువులు, పిల్లలు, కౌమార దశలోనివారు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, వయోవృద్ధులలో ఆరోగ్య పెంపుదలకు, రోగ నివారణకు ఈ ఆహార సంబంధ మార్గదర్శకత సూత్రాలు ప్రాధాన్యతనిస్తాయి. ఇతర సంబంధిత అంశాలతో చెప్పుకోవలసినవి. పోషణ, ఆరోగ్యాలను బాగా ప్రభావితం చేసే శారీరక శ్రమ, ఆరోగ్యరక్షణ, రక్షిత మంచినీరు, సాంఘిక మరియు ఆర్థిక పురోగతి.

విటమిన్-ఎ లోప పరిస్థితిని గమనిస్తే 1-5 ఏళ్లపిల్లల్లో దాదాపు మూడుశాతం దాక బైటాట్‌స్పాట్స్ (కంటి తెల్లగుడ్డుపై మచ్చలు), రేచీకటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రతిఏటా, సుబారు 30,000-40,000 మంది పిల్లలు గుడ్డి వాళ్లవుతున్నారు. ఇతర రుగ్మతలు రావడం, మరణం సంభవిస్తే ప్రమాదాలను విటమిన్-ఎ లోపం ఎక్కువ చేస్తుందికూడా.

సుమారు 50శాతం పోషణ సంబంధ రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆ జబ్బు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో (70 శాతం-90శాతం మందికి) ఎక్కువగా ఉంటుంది. అలాగే 50శాతం కంటే ఎక్కువమంది (1-5 ఏళ్లలోపు) పిల్లలు రక్తహీనత బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 85,000 మాతృ మరణాలకు రక్తహీనత కారణమవుతుందని అంచనాలు చెబుతున్నాయి. బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడానికి పోషణ సంబంధ రక్తహీనత ఒక ముఖ్యమైన కారణం. పెద్దవారిలో పనిచేసే సామర్థ్యంపై పిల్లల్లో గ్రహణశక్తిపై కూడా రక్తహీనత దుష్ప్రభావాన్ని చూపుతుంది.

అయోడిన్ లోపంవల్ల గాయిటర్ (మెడదగ్గర థైరాయిడ్ గ్రంథి వాపు), క్రొత్తగా పుట్టిన పిల్లల్లో హైపోథైరాయిడిజం, మానసిక మాంధ్యత, నాడీ మండల వ్యవస్త వికాసంలో ఆలస్యం, గిటకబారడం, మూగచెముడు, కండరాలు, నరాలకు సంబంధించిన వ్యాధులు మొదలైనవి కలుగుతాయి. తల్లుల్లో అయోడిన్ లోపం కలిగితే దానివల్ల ముఖ్యంగా పిల్లల్లో క్రెటినిజం ఏర్పడుతుంది. దాని కారణంగా పుట్టినప్పటి నుండి పిల్లలు శారీరక, మానసిక మాంధ్యతకు గురవుతారు. దేశంలో దాదాపు 90,000 మృత శిశుజననాలు, పురిట్లో మరణాలు ప్రతి సంవత్సరము అయోడిన్‌లోపంవల్ల కలుగుతున్నాయి. సుమారు 40మిలియన్‌ల మంది గాయిటర్ జబ్బును, 2.2 మిలియన్లు క్రెటినిజంకు, 6.6 మిలియన్లు తక్కువస్థాయి మానసిక నాడీమండల సంబంధ రుగ్మతలకు గురవుతున్నారు.

### వివిధ జీవిత దశల్లో ఆహారం ప్రాముఖ్యత

శారీరకంగా చురుకుగా, ఆరోగ్యంగా ఉండడానికి : పోషక పదార్థాల సాంద్రత ఎక్కువగా ఉండి తక్కువ క్రొవ్వుఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. (వృద్ధాప్యం)పని ఉత్సాదకత సరిగాఉండి, ఆహార సంబంధ జబ్బులను నిరోదించి, గర్భసమయంలో, పాలిచ్చే సమయంలో తగినవిధంగా ఆదుకోవడానికి : తగినంత పుష్టినిచ్చే ఆహారం, గర్భిణీని ఉన్నప్పుడు, పిల్లలకు పాలిస్తున్నప్పుడు, అదనపు ఆహారం తీసుకోవాలి.

శీఘ్ర పెరుగుదలకు, పరిపక్వత చెందడానికి, ఎములక అభివృద్ధికి ఆకుకూరలు, పప్పులు, గింజలు, ధాన్యాలు, చేపలు, పాలు శరీర నిర్మాణక, రక్షణ ఆహార పదార్థాలు తీసుకోవాలి. (యువత)పెరుగుదల, వికాసానికి, అంటువ్యాధులను ఎదుర్కొనేందుకు శక్తిజనకాలు, శరీర నిర్మాణక, రక్షణ ఆహార పదార్థాలు (పాలు, కూరగాయలు, పళ్ళు) తీసుకోవాలి.

## గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించి, పరిశీలించిన ఆర్డీవో మంగీలాల్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తులను భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ శుక్రవారం పరిశీలించారు. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం, తూరుబాక, కొత్తదంతెనం గ్రామపంచాయతీలను భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ పర్యటించి ధరఖాస్తు చేసుకున్న ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరఖాస్తుతో పాటు వారు సమర్పించిన అన్ని పత్రాలు పరిశీలించి సర్వే పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, రెవెన్యూ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మయ్య, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు చేసిన ప్రతీ ఇంటికి వెళ్లి విచారణ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:**



గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసిన ప్రతీ ఇంటికి వెళ్లి విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. శుక్రవారం గృహలక్ష్మి ధరఖాస్తులు విచారణ ప్రక్రియపై రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గృహలక్ష్మి పథకానికి వచ్చిన ధరఖాస్తులు విచారణ ప్రక్రియను తహాసీల్దార్లు, ఎంపీడీవోలు తనిఖీ చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అన్నారు. ధరఖాస్తుదారులు ఇంటికి సంబంధించిన ఆధారాలను విచారణ టీములకు చూపాలని చెప్పారు. విచారణ నివేదికలు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, తహాసీల్దార్లు ధృవీకరణ తదుపరి ఆర్డీవోలు ధృవీకరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో రవీంద్రనాథ్, మున్సిపల్ కమీషనర్లు, తహాసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎంవోగా డాక్టర్ సుజాత

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:**



సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో అడిషనల్ సీఎంవో (అడ్మినిస్ట్రేషన్)గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుజాత చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఆమె ప్రధాన ఆస్పత్రిలోని తన ఛాంబర్‌లో సీఎంవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది అధికారులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రత్యేక ప్రణాళికలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడఎబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు విద్యార్థుల కనీస సామర్థ్యాల అంచనా, బేసిక్ లెవెల్ వెలికితీయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురుకులం కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల కోసం బేసిక్ నాలెడ్డ్ అంచన టెస్ట్ తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులలోనే కాక బేసిక్ నాలెడ్జ్, విద్యార్థులలో ఏ విధంగా ఉన్నది పరిశీలన చేయడానికి ఈ యొక్క కార్యక్రమం రూపొందిస్తున్నటులన ఆయన అన్నారు. కే-12 యాక్టివిటీ అకాడమీ హైదరాబాద్ వారిచే రుమేల బృందం సారధ్యంలో ఈ కనీస సాధన సర్వే చేపట్టడం జరగిందని, వారి సూచనల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 60 ఆశ్రమ పాఠశాలలు, 225 జిపి పాఠశాలలో 12859 మంది విద్యార్థులకు, మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఈ విద్యార్థుల కనీస సామర్థ్యాల అంచనా వేయడానికి గురుకులం కళాశాలలోని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, వారు ఒక్కొక్క ఉపాధ్యాయునికి 50 మంది పిల్లలను కేటాయించడం జరిగిందని, వారు పిల్లలో దాగివున్న సామర్థ్యాలను వెలికి తీసి వారికి భవిష్యత్తులో విద్యపై మక్కువ కలిగేలా కృషి చేస్తారని ఆయన అన్నారు. సంబంధిత ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు తప్పనిసరిగా గిరిజన విద్యార్థుల కొరకు చేపడుతున్న వినూత్న కార్యక్రమానికి వారితో సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ ఇన్చార్జ్, ఆర్‌సీఓ గురుకులం డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎసిఎంఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పోరాటాలలో పాల్గొనండి

**సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



**ఖమ్మం, ప్రభాతవార్త**

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 1 నుంచి 7 వరకు పోరాటాలు నిర్వహించాలని సీపీఎం నిర్ణయించిందని, ఈ పోరాటాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 10 నుంచి 17 వరకు జరుగనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో పాల్గొనాలని కోరారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతోందని విమర్శించారు. ధరల నియంత్రణలో కేంద్రం పూర్తిగా విఫలం అవుతోందన్నారు. కార్పొరేట్ వ్యాపార వర్గానికి మేలు చేసే పద్ధతిలోనే కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల బాధలను, సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో కేంద్ర సర్కార్ లేదన్నారు. మరో వైపు ప్రమాదకర మతోన్మాద రాజకీయాలను ముందుకు తెస్తోందని తెలిపారు. దీని వలన ప్రజల మధ్య వైషమ్యాలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్నాయని ఆందోళనవ్యక్తం చేశారు. రాష్ట్రంలో సైతం ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల పేర ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజల దైనందిన, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలో విఫలమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 1 నుంచి 7 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం దేశ వ్యాపిత పోరాటాలను నిర్వహిస్తోందని, ఈ ప్రజా పోరాటాలలో ప్రజలు అత్యధికంగా పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే ఈ నెల 10వ తేదీ నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బల్లెపల్లిలో మూడవ డివిజన్‌లో భవన నిర్మాణ కార్మిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పేరాబోయిన వెంకన్న హాజరై మాట్లాడుతూ .. నిర్మాణ కార్మికులకు గతంలో ప్రభుత్వం చెప్పినట్టుగా కార్మికులకు టూ వీలర్ మోటార్ సైకిల్ ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్ళించొద్దని దళారీ వ్యవస్థను అరికట్టాలని, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు త్వరగా అమలు చేయాలని, అలాగే నిర్మాణ కార్మికులకు గృహలక్ష్మి పథకం కింద రూ.5లక్షలు ఇవ్వాలని, అలాగే నిర్మాణ కార్మికులకు కార్మిక బంధు కింద రూ.10లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకన్న, భూమయ్య, రాములు, వెంకన్న, ఉప్పలయ్య, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ల నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

**-అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ద్వారా చేపడుతున్న పనులకై మంజూరు చేసిన నిధులు వృధా కాకుండా గిరిజన ప్రజలకు ఉపయోగపడే విధంగా సంబంధిత డీఈలు, ఏఈలు పనులు సకాలంలో పూర్తిచేయాలని, ఏమాత్రం అశ్రద్ధ చేసిన సంబంధిత ఇంజనీర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇంజనీరింగ్ డిఈలు, ఏఈలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా వివిధ మండలాలల్లోని గిరిజన గ్రామాలలో చేపడుతున్న పనులు నాసిరకంగా కాకుండా పదికాలాలపాటు నిలిచి ఉండే విధంగా పనులు చేపట్టాలని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో రోడ్లు, ఆశ్రమ పాఠశాలలు, సబ్ సెంటర్లు, జిపిఎస్ పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు గిరిజనులకు, విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని, పనులు ఎక్కడ పెండింగ్‌లో ఉంచకుండా చూడాలని అన్నారు. నిధులు విడుదలై చేపట్టవలసిన పనులు జాప్యం జరగకుండా చూడాలని, టెండర్లను పలిచిన పనులు చేయని పక్షంలో టెండర్‌దారులను రద్దు చేయాలని, అలాగే ఆశ్రమ పాఠశాలలో ఆట స్థలాలు, కాంపౌండ్ వాల్సు, నిర్మాణం దశంలో ఉంటే తొందరగా పూర్తయ్యే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ సెంటర్లు సౌకర్యాలు చాలా కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, ప్రతి జిపి పాఠశాలల్లో అంగన్వాడీ సెంటర్‌లలో కరెంటు, తాగు నీరు, టాయిలెట్స్ తప్పనిసరిగా ఉండాలని, వాటికి సంబంధించిన పనులు మాత్రం త్వరితగతిన పూర్తి చేయాలని, కోయగూడెంలో కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ సెంటర్ పనులు తొందరగా ప్రారంభించాలని, ఇప్పటివరకు పాఠశాలల్లో బెల్ మౌత్‌కి సంబంధించిన నిర్మాణం పనులు తొందరగా ప్రారంభించాలని, అలాగే కాంపౌండ్ వాల్ అణువు గాని చోట పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఆది ఆదర్శ గ్రామ యోజన పథకం కింద నిధులు మంజూరై అంగన్వాడీ స్కూల్స్, సబ్ సెంటర్ల నిధులు కేటాయించి పనులు పూర్తయిన తరువాత నిధులు మిగిలి ఉంటే పక్కనే ఉన్న జిపిఎస్ స్కూల్‌లకు, ఎంపీపీ స్కూల్‌లకు, కేటాయించి పనులు చేయించాలని, ముఖ్యంగా మోడల్ అంగన్వాడీ స్కూల్స్‌లో టాయిలెట్స్, కరెంటు, మంచినీరు, ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా జీపీఎస్ స్కూల్స్‌లో అంగన్వాడీ సెంటర్లలో సౌకర్యాలతో పాటు పెఎయింటింగ్స్ గనుక సరిగా లేకపోతే సంబంధిత ఏయిలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అప్పటి వరకు గ్రౌండ్ అయిన పనులు నిర్మాణం జరుగుతున్న పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి కావాలని అన్నారు. గిరిజనులకు సంబంధించిన ఏ పనులు ఉన్నా సంబంధిత డీఈలు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గిరిజనుల సంక్షేమం కోసమే మనం పని చేస్తున్నామని ముందుగా వారి గ్రామాలలో ఉన్న పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ ఇన్చార్జి, ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, సంబంధిత డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల రాజ్యాధికారం కోసం శంఖారావం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఆదివారం ఉదయం 11 గంటలకు కొండా లక్ష్మణ్ బాపూజీ సరూర్ నగర్ స్టేడియం, ఎల్బీనగర్ హైదరాబాద్‌లో జరిగి పద్మశాలీల శంఖారావం సభకు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలిలు భారీ ఎత్తున హాజరు కావాలని, ఈ సభ ద్వారా పద్మశాలీల ఐక్యత త్తాను ప్రభుత్వాలకు చాటి చెప్పాలని, రాబోయే ఎన్నికల్లో పద్మశాలీలకు మేమెంతో మా వాటా అంత రాజ్యాధికారం కల్పించాలని, అధికార విపక్షాలను డిమాండ్ చేశారు. ఈ సభకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కులస్తులందరూ సకుటుంబ సపరివారంగా విచ్చేసి సభను విజయవంతం చేయాలని, ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్‌బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పెండెం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి బండారు శ్రీను, యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చందా వీరభద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరమ్మగా గిరి బిడ్డ..!

**-భద్రాచలం గిరిజన గురుకుల బాలికకు ఎంబిబిఎస్ సీట్**





**భద్రాచలం ప్రభాతవార్త:**

పేదింటి గిరి బిడ్డ డాక్టరమ్మ కాబోతోంది. సాధన చేస్తే సాధించలేనిది ఏది లేదు అన్న సూక్తికి ఈ బాలిక నిలువుటద్దం. ఎంబీబీఎస్ సీటు సాధించి భళా అనిపించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, ముచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టం వెంకన్న కుమార్తె కొట్టం కుసుమాంజలి భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ బైపీసీ కోర్స్ చదివింది. ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 891 మార్కులు సాధించి ఇంటర్‌లో తన సత్తా చాటిన ఈ విద్యార్థిని డాక్టరు అవ్వాలన్నదే తన ఏకైక లక్ష్యంగా పెట్టుకొని 2023 నీట్ పరీక్షలకు హాజరైంది. ఈ పరీక్షలో 90.19 మార్కులు కైవసం చేసుకుని కాలోజీ నారాయణరావు యూనివర్సిటీ పరిధిలోని చల్మడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరీంనగర్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ పొందింది. దుమ్ముగూడెం మండలం కొర్సా లక్ష్మితో పాటు, అనేక మంది భద్రాచలం గిరిజన గురుకులంకు చెందిన ఆడపిల్లలు ఐఐటి, ఎన్ఐటీ సీట్లు సాధించి ఇప్పటికే తమ ప్రతిభ పాటవాలు చాటగా, తాజాగా భద్రాచలం గిరిజన గురుకులం కళాశాలలో బైపిసి గ్రూప చదివిన కొట్టం కుసుమాంజలి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఇన్చార్జ్ ఆర్‌సిఓ డేవిడ్‌రాజ్ ఎంతగానో ప్రశంసించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిఆపల్ ఎం.దేవదాసు, స్టాఫ్, విద్యార్థినిలు ఈ బాలికను అభినందించారు.




# 18యేండ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకోండి

అశ్వాపురం,సెప్టెంబర్01,ప్రభాతవార్త.



01అక్టోబర్2023 నాటికి 18యేండ్లు నిండిన మండలంలోని ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ ఎం రమాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నందున మండలంలోని 41పోలింగ్ సెంటర్లలో బూత్ లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో వుంటారని నూతనంగా ఓటు నమోదు చేసుకునేవారు ఫారమ్06, మరణించినవారి ఓటు తొలగించేందుకు ఫారమ్07, మార్పులు చేర్పులకొరకు ఫారమ్08 ద్వారా సవరణలు చేసుకోవాలని తెలిపారు. ఓటరు హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా నూతన ఓటరుగా, సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ ప్రతాప్, ఆర్ఐలు రాజేశ్వరరావు, నాగమణి, రికార్డ్ అసిస్టెంట్‌లు నర్సింహారావు, రమేష్ పాల్గొన్నారు.

# దోమలవ్యాప్తిని అరికట్టాలని ఎస్సీకాలనీవాసుల మొర

అశ్వాపురం,సెప్టెంబర్01,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో ఇటీవల నిర్మించిన సీసీరోడ్లకు నీరు వెళ్ళేందుకు తూరలు ఏర్పాటు చేయకపోవడంతో పల్లపు ప్రాంతాలలో నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని వారిని అరికట్టేందుకు పాలకవర్గం, అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. దోమలు విజృంభిస్తున్నందున కాలనీవాసులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలబారిన పడుతున్నారని, నీరు నిల్వవుండకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి తిప్పని శ్రీనివాస్ కూతురు స్పందన డెంగీ జ్వరం తో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు శుక్రవారం కరకగూడెంలో శ్రీనివాస్ భార్య శ్రీలతను పరామర్శించి స్పందన మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. అదర్యపడవద్దు అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు రావుల సోమయ్య, బుడగం రాము, పెద్ద రామలింగం, చిట్టిబాబు తధితరనాయకులు పాల్గొన్నారు..



# మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 140 శాతం నమోదు

## - ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసం 140 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయం లోని కాన్ఫిరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7,78,200 లక్షల టన్నులకు గాను 10,88,902 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియా నుండి 10,88,907 లక్షల టన్నుల బొగ్గును రవాణ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏరియాలో 12లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 10.22 లక్షల క్యూబిక్ మీటర్లు తీయడం జరిగిందన్నారు.



మణుగూరు ఏరియాలో ఆగస్టు మాసంలో 313.5 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, కేపీయూజీ ఏజెంటు వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావ్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డాక్టర్ శేషగిరిరావు, సింగు శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్‌లు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

## -మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :



మణుగూరు మున్సిపాలిటీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మున్సిపాలిటీలో అనేక గ్రామాల్లో పర్యటించడన జరిగిందని పలు గ్రామాల్లో విద్యుత్ దీపాలు లేక చీకట్లలో ఉన్నాయని అన్నారు. ఎన్ని మార్లు మున్సిపల్ కమిషనర్‌కు సమస్యను విన్నవించిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సొందే కుటుంబరావు, అక్కి నర్సింహారావు, ఎస్వీ నాయుడు, జక్కుల రాజబాబు, రాయల భిక్షం, రాములు పాల్గొన్నారు.

# పూజారి పుల్లయ్య పార్ధివదేహానికి నివాళులు అర్పించిన ఎంపీపీ

అశ్వాపురం,సెప్టెంబర్01,ప్రభాతవార్త.



ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య వీరాభిమాని చింతిర్యాలకుచెందిన పూజారి పుల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. అతని మరణవార్త తెలుసుకున్న ఎంపీపీ ముత్తినేని సుజాత, జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్, ఎస్‌కే ఖదీర్ మృతుని పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించినవారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పున్నారెడ్డి, బొబ్బల నాగేష్, ఎంహెచ్పీ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్, యువజన నాయకుడు బైగాని శివగౌడ్ వున్నారు.

# మొండికుంటలో నత్తనడకన డ్రైనేజి నిర్మాణపనులు

అశ్వాపురం,సెప్టెంబర్01,ప్రభాతవార్త.



మండల పరిధిలోని మొండికుంటలో డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతుండటంతో వ్యాపారస్తులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జూన్ నెలలో ప్రారంభించిన పనులు మందకొడిగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సైడ్ డ్రెయిన్‌పై స్లాబ్ నిర్మాణం ప్రతి 5అడుగులకు 2అడుగుల బిళ్ళలు (చెత్తను తొలగించేందుకు) వేయాల్సివుండగా అధికారపార్టీ నాయకుల ఇండ్లముందు ఏకధాటిగా వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవైపు పూర్తి కాకుండానే మరోవైపు గోతులు తీయడంతో అంతర్గత రహదారులకు వెళ్ళే ప్రజలు, బాటసారులు, దుకాణాలకు వెళ్ళే కస్టమర్లు, బ్యాంకుకు వెళ్ళేందుకు ఖాతాదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నామ్స్ ప్రకారం నిర్మాణం చేపట్టి, పనులను వేగవంతం చేయాలని మొండికుంట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గృహలక్ష్మీకి ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :




గృహలక్ష్మీకి ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని, అర్హులైనపెదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక శ్రామీన భవన్‌లో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకానికి అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో కొడిశాల రాములు, టీవీఎంవీ ప్రసాద్, నాగమణి, సుధాకర్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :

మణుగూరు మండలంలో ఐసీడీఎస్ ఆధ్వర్యలో శుక్రవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. మణుగూరు-1,4, శివలింగాపురం ఎస్సీ కాలనీ అంగన్ వాడి కేంద్రాల్లో నిర్వహించిన పోషణ మాసోత్సవ ర్యాలీ, తల్లుల సమావేశంకార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పిల్లలకు పోషక ఆహారలోపం పై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుశీల, మల్లీశ్వరీ, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారునికి మదర్‌థెరిస్సా సేవా పురస్కారం

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకు చెందిన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోతు కిషన్‌నాయక్‌కు మదర్‌థెరిస్సా సేవా పురస్కారం లభించింది. ఆగస్టు 31రాత్రి విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నెషనల్ విజయవాడ, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవలు అందించిన వారిని గుర్తించి మదర్‌థెరిస్సా సేవా పరస్కారాలు ప్రదానం చేయగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి గుగులోతు కిషన్‌నాయక్‌కు అతడు చేసిన సేవా పురస్కారానికి గాను ఈ అవార్డు వరించింది. ఈ అవార్డును విజయవాడ ఎంఎల్‌ఏ మల్లాడి విష్ణు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎపిఐడిసి చైర్మన్ బండి పున్యశీల, లయన్స్‌క్లబ్



అధ్యక్షుడు సుధాకర్‌బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విద్యాదర్‌రావు, ఎక్స్‌రే సాంస్కృతిక సాహిత్య అకాడమి చైర్మన్ కొల్లూరి చంద్రశేఖర్‌రావుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్ధాలుగా సామాజిక సేవలు అందిస్తూ గ్రామాల్లో అనేక చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు, పేద బాలికలకు, అనాథలకు, వృద్దులకు, వికలాంగులకు చేసిన సేవలకు గాను అవార్డు దక్కిందన్నారు. అదేవిధంగా గిరిజన తండాల్లో ఉచిత వైద్యశిభిరాలు, మద్యపాన నిషేదంపై, మూఢనమ్మకాలపైన, బాల్యవివాహాలపైన తదితర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడినందుకు గాను అవార్డు లభించడం ఎంతో సంతోషకరం అన్నారు. గతంలో కూడా వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డు, మహాత్మపూలే, సావిత్రిబాయిపూలే, అంబేద్కర్ జాతీయ అవార్డులు, అబ్దుల్‌కలాం, కొమురంభీం, సాహుమహరాజ్, మహాత్మగాంధీ, ఇందిరా ప్రియదర్శిని అవార్డులు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహబూబాబాద్ జిల్లాలో ఐదు సార్లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకోవడం జరిగిందన్నారు. మదర్‌థెరిస్సా సేవా పురస్కారం రావడంలో కృషిచేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# మతోన్మాద బిజెపిని ప్రతిఘటించండి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్01, ప్రభాతవార్త**

దేశంలో బిజెపి పాలనలో అన్ని రాష్ట్రాల్లో మతోన్మాదం పెరిగిపోయిందని దేశ ప్రజల సామాజిక, ఆర్థిక, ప్రాణభద్రతకు ముప్పు వాటిల్లుతుందని మతోన్మాద బిజెపిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో బిజెపి పాలనలో అనేక రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. మతోన్మాద శక్తుల



మూలంగా దేశ ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ జిడిపి రోజురోజుకు పడిపోతుందని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జిడిపి పెరిగిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దశాబ్ధకాలంగా ఉపాధి, ఉద్యోగాలు లేక యువతశక్తి నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం 7.5శాతానికి పెరిగిపోయిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అందకపోతే సిపిఎం పార్టీ దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ ససమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, శ్రీను, వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జీవితభీమా వారోత్సవాలు

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

భారతీయ జీవితభీమా సంస్థ 66సంవత్సరాలు పూర్తిచేసుకొని 67వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చిన మొదటి పాలసీదారునితో మొదటిరోజు వారోత్సవాలను ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చిన పాలసీదారుల సమస్యలు తెలుసుకొని వారి పనులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని కోరారు. పాలసీదారులే మన దేవుళ్లుగా భావించాలన్నారు. అనంతరం పాలసీదారులకు, కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితభీమా సంస్థలో పనిచేయడం మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. పాలసీదారులకు అనుకోకుండా ప్రమాధం సంభవిస్తే వారి కుటుంబానికి ఆర్థికంగా ఎల్ఐసి అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో దేశంలోనే మొదటిస్థానంలో ఉందని కొనియాడారు. పాలసీ



కాలం పూర్తి అయిన వారం రోజుల్లోనే డబ్బులను వారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. పాలసీదరునికి అనుకొని ప్రమాధం ఎదురైతే పాలసిదారుని నామిని ఖాతాలో వారం రోజుల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. మరే ఇతర కంపెనీలు చెల్లించని డెత్‌క్లమ్‌లు జీవితభీమా సంస్థ చెల్లిస్తుందడనంలో అతిశయొక్తిలేదు. జీవిత భీమా సంస్థ ఇంతగా ఎదగడానికి మా ఏజెంట్లు మూలస్థంభాలని కొనియాడారు. వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ నెలలో ఏజెంట్ మిత్రులు అధికమొత్తంలో పాలసీలు చేసి డివిజన్ లెవల్‌లో మహబూబాబాద్ బ్రాంచ్‌ను మొదటిస్థానంలో నిలుపాలని కోరారు. దీంతోపాటు డెవలప్‌మెంట్ ఆఫిసర్ పనితనం, కార్యాలయ సిబ్బంది శ్రమ వీటన్నింటికి తొడవడంతో నేటికి మొదటివరుసలో ఉన్నామన్నారు. వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు ఎజెన్సీడే నిర్వహిస్తామని, మూడవ రోజు స్టాఫ్‌డే నిర్వహిస్తామని, అదేరోజు గురుదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఐదవ రోజు సీనియర్లకు సన్మాన కార్యక్రమంతో వారోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎడియం నాగమణి, అసిస్టెంట్ మేనేజర్‌లు ప్రవీణ్, శ్రీనివాసులు, కార్యాలయ ఉద్యోగులు రవికుమార్, హన్మంతుబాబు, మంగ్య, యాకుబ్‌అలీ, సుజాత, ఆనంద్, మల్లేశం, శంకర్, ప్రణయ్, మల్లయ్య, నవీన్, ఏకాంబ్రంచారి, డెవలప్‌మెంట్ ఆఫిసర్స్, ఏజెంట్‌లు బెల్లంకొండ శ్రీనివాస్(లియాఫి డివిజనల్ ట్రెజరర్), వై.శ్రీరాములు(జోనల్ ఈసి మెంబర్), బి.రామచంద్రు(లియాఫి బ్రాంచ్ అధ్యక్షుడు), ఎస్.కె మధార్(డివిజనల్ నాయకులు), పాశం శ్రీనివాస్, పాలసీదారులు, సిబ్బంది దస్తగిరి, హమీద్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఎల్-1 విజయవంతం కావాలి

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

ఇస్రో శాస్త్రవేత్తలు సూర్యమండలం మీదకు ప్రయోగించబోతున్న ఆదిత్య ఎల్-1 విజయవంతం కావాలని పట్టణంలోని వర్సటైల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎండి ఖలీద్‌పాషా కోరారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులతో కలసి ఆల్ ది బెస్ట్ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు ప్రవీణ్ ఆదిత్య ఎల్-1 నమూనాను తయారుచేసి అది ఏ విధంగా పనిచేస్తుంది దాని ఉపయోగాల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, వినోద్, హఫీజ్, జైపాల్, అక్బర్,




మీనాక్షి, జరీనా, రజిత తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి



**ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త**

ఈ నెల 10న నిర్వహించే సింగరేణి కాంట్రాకు కార్మికుల సదస్సును విజయవతం చేయాలని ఇఫ్టూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్ షావాలి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం చండ్ర కృష్ణమూర్తి భవనంలో నిర్వహించిన సమావేశంలో అయనపాల్గొని మాట్లాడారు. సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నట్లు ఆరోపించారు. కనీస వేతనం చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మండిపడ్డారు. పర్మినేట్ కార్మికులకు కలిపించే సదుపాయాలను వీరికి వర్తిపంచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో రఘు, వెంకన్న, సుమిత్ర, పద్మ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానం రద్దు చేయాలి : పీఆర్‌టీయు

**ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త**

కొత్త పించన్ విధానం రద్దు చేసి పాత పించన్ విధానం అమలు చేయాలిన పీఆర్‌టీయు భద్రాద్రా కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. శుక్రవారం కరెంటాఫీ వద్ద ఉన్న సుభాష్‌నగర్ ఉన్నత పాఠశాలో నిర్వహించిన ఉన్నతి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపాద్యాయులకు అవసరమైన అంశాలపైన శిక్షణ ఇచ్చారు. టీచర్ల బదలీలు, ప్రమోషనులపై అవగాహన కలిపించారు. సీపీఎస్ విధానాన్ని కొన్ని రాష్ట్రాల్లో రద్దు చేశారన్నారు. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో సైతం బిఆర్‌ఎస్ ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. సీపీఎస్ విధానం రద్దుకై భవిష్యత్తలో నిరసన, ఆందోళన, ధర్నాకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఎస్ రద్దు కోసం స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు వినతి పత్రాలను ఇవ్వాలని స్థానిక పీఆర్‌టీయు నాయకత్వానికి సూచించారు. ఈ సమావేశంలో రమేష్, మోతిలాల్, రవీందర్, వీరస్వామి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే : పొంగులేటి



**పొంగులేటి రోడ్‌షోకు భారీ స్పందన**

**ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త:**

తెలంగాణలో వచ్చేది ఇందిర్మ రాజ్యమని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచారం కోఆర్డినేటర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవాంర ఇల్లందులో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ నినాదం నిర్వహించిన రోడ్‌షో కార్యక్రమంలో పాల్గొన్నారు, శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా చైర్మన్ కోరం కనకయ్య అధ్వర్యంలోనిర్వహించిన ప్రభుత్వ వైద్యశాల నుంచి ఆమ్‌బజార్, బుగ్గవాగు, పాతబస్టాండ్ మీదుగా జగదాంబ సెంటర్‌కు చురకున్నారు. దారిపొడవుత ప్రజలకు అభివాదం చేస్తు ముందుకు సాగారు. అనంతరం మాట్లాడుతూ, తెంగాణలో దోపిడి రాజ్యం, కుటుంబ పాలన సాగుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు మేలు జరగలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోని వచ్చి కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలన్నారు. అభ్యర్థులు ఎవరైన హస్తం గుర్తుకు ఓటు వెసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు డానియల్, సాంబమూర్తి, సూర్య, నిర్మల, అనసూర్య, సర్పంచులు పద్మ, స్వాతి, ఎంపీటీసీలు, రాము, సూరేందర్, నాయకులు మూతి కృష్ణ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల ఇష్టారాజ్యంగా బిసి బంధు ఎంపిక

దమ్మపేటరూరల్, ప్రభాతవార్త : నిరుపేద బిసి లకు తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందజేయడం సంతోషకరమైనప్పటికీ ఎంపిక చేసే అధికారులు, రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం అనర్హులైన వారిని ఎంపిక చేశారనే ఆరోపణలు మండలంలో తాజాగా చర్చకు వచ్చాయి. శుక్రవారం స్థానిక పట్టణంలో సమావేశమైన ' పూసల సంఘం ' సభ్యులు ఈ మేరకు అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయితీల వారీగా జనాభా ప్రాతిపదికన అందివ్వాల్సిన బిసి బంధు లో అనేక తప్పులు ,అవకతవకలు జరిగాయని ఆరోపించారు. లక్ష్యం ఒకటైతే ,లబ్ధి పొందినవారు వేరొకరని మండిపడ్డారు. బిసిలలో దాదాపుగా 300 కు పైగా తెగలు, ఎబిసిడి వర్గీకరణలు ఉంటే, అన్ని కులాలకు బిసి బంధు వర్తింపజేయడం లేదని ప్రభుత్వం ముందుగానే సూచించినమాట వాస్తవమే, కానీ నిర్దేశించిన కులాలలో కూడా పేద, నిరుపేద ,ఆర్ధిక స్థోమత, తలసరి ఆదాయ ధృవీకరణ పత్రాల పరంగా పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది.కానీ మండలంలోని 31 పంచాయితీలలో



కొన్ని పంచాయితీలలోనే బిసి లు ఉన్నారు. అందునా నిర్ణయించిన కేటగిరిల ప్రకారం ఎక్కువ శాతం పంచాయితీలలో అసలు లేరు. కానీ బిసిలలో అధిక శాతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉండనే ఉన్నారు. వారికే ఎక్కువ శాతం బిసిబంధు రుణాలు మంజూరు చేయబడ్డాయని ఆరోపించారు. ప్రతిరోజు పూసలు, గాజులు , కుంకం అమ్ముకుంటూ జీవనం సాగించే పూసల సంఘం వారికి పట్టణ కేంద్రంలో ఒక్కరికి కూడా బిసి బంధు రాకపోవడం పై నిస్సాహాయత వ్యక్తం చేశారు. రెండు మూడు బిల్డింగ్ లు ఉండి, కుమారులు కోడళ్ళు ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి, అద్దెలతో వడ్డీలకు రుణాలు ఇచ్చేవారికి బిసి బంధు మంజూరు కావడం హాస్యా స్పదంగా ఉందన్నారు. చేతి వృత్తుల వారికి మాత్రమే అని నిబంధనలు ఉంటే, తాత్కాలికంగా చేతి వృత్తులు చేస్తున్న వారికని అర్థమా...? లేక కులవృత్తులపై ఆధారపడలేక వ్యాపారాలు చేసుకునే వారని అర్థమా...? అంటూ ప్రశ్నించారు. బిసి బంధు సక్రమంగా ఎంపిక చేయకపోవడం వలన స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పై కూడా వచ్చే ఎన్నికల్లో ప్రభావం పడకతప్పుతుందా...? అంటూ విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో అధికారులు కూడా రాజకీయ నాయకులతో కలిసి, రాజకీయాలు చేస్తున్నారే తప్ప వారి ఉద్యోగ భాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలేదనే విమర్శలు పలువురి నుండి వ్యక్తమవుతున్నాయని బిసి సామాజిక నాయకులు కొందరు విమర్శించారు. కొన్ని సామాజిక వర్గాల వారికే బిసిబంధు అందించడంతో ప్రభుత్వం పై విసుగుతో ఉన్నట్లు సమాచారం. కార్యక్రమంలో పొదిలి కృష్ణ,దండు పిచ్చయ్య, పొదిలిరాజు, నాగరాజు,వేను రమణ,సీతయ్య, రామకృష్ణ,శ్రీను,వెంకటేశ్వరరావు ఉన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే మెచ్చా సుడిగాలి పర్యటన

**బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి:ఎమ్మెల్యే మెచ్చా**

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం అశ్వారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అశ్వారావుపేట పట్టణంతో పాటు మండలంలోని మల్లాయిగూడెం, అనంతారం, నారాయణపురం, బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, వడ్డెరంగాపురం, నందిపాడు, కుదుములపాడు, దురదపాడు, మొద్దులమడ, ఊట్లపల్లిలో పర్యటించి నూతనంగా నిర్మించిన అంతర్గత సిసిరోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు. ప్రతీ





ఒక్క వర్గానికి, ప్రతీ ఒక్క కుటుంబానికి అండగా ఉండేందుకు ఎన్నో బృహత్కర పథకాలు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఇక అశ్వారావుపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా ఇంకా కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు మరలా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే పర్యటన మండలంలో దాదాపు 100 కార్లతో జరగడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బండి పుల్లారావు, యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలకు శిక్షణ



దమ్మపేట, ప్రభాతవార్త: దమ్మపేట రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓలకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ ముజాహుద్దీన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండన వారు ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకునే విధంగా చూడాలని, ఫారం 6 ద్వారా కొత్త ఓటు నమోదు, మరణించిన వారి పేరు నమోదుకు ఫారం 7 ద్వారా జాబితా నందు తప్పుల సవరణ, ఓటరు బదిలీ ఏయాలని తెలిపారు. ఈక్రమంలో 2.3 తేదీల్లో జరిగే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయండి

కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ, వర్ధంతి వేడుకలను ముచ్చర్ల గ్రామ సెంటర్‌లోశనివారం ఉదయం 9గంటలకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు.వేడుకలలో టిపిసిసి ప్రధానకార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తారన్నారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ శాఖలఅధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నాగుపల్లి ఘనంగా బోనాల పండుగ



దమ్మపేట, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో శుక్రవారం బోనాల వేడుక



ఘనంగా జరిగింది. గ్రామంలో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో బోనాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పాల్గొని బోనమెత్తుకున్నారు. అదే విధంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు జారె ఆదినారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం శ్రావణ మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అష్టలక్ష్మి అమ్మవార్లకు భక్తులు కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. అదే విధంగా భక్తితో లలిత సమస్రపారాయణం జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయంలో అందజేశారు.

## నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: పలు డిమాండ్‌ల సాధనలో భాగంగా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులకు హాజరయ్యారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా జెఎసి పిలుపు మేరకు మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, క్లస్టర్ రీసోర్స్ పర్సన్‌లు, ఐఈఆర్‌సిలు, మెసెంజర్‌లు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్‌లు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, మినిమం టైం స్కేల్‌ను మంజూరి చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎంఆర్‌సి వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు, ఐఈఆర్‌పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్‌లకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనం ఇవ్వాలి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్ స్వీపర్‌లకు, కేర్ సెక్యూరిటీలకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనం రూ.15,600లు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద వైద్యాధికారి పూర్ణచంద్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వారికి వేతనం చెల్లించకుండా తక్కువ చెల్లిస్తున్నారని దీంతో వారు నష్టపోతున్నారని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం వారికి నిర్ణయించిన వేతనం చెల్లించేలా చూడాలని కోరారు.

## ఇంటింటికి మట్టి సేకరణలో బిజెపి



వలిగొండ, ప్రభాతవార్త ::

భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరుల సమస్మరణ అర్థం అమృత వాకిట నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని నిర్మిస్తున్న నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బిజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ, నాగెల్లి సుధాకర్‌గౌడ్, మారోజు అనిల్‌కుమార్, మైసోల్ల మత్స్యగిరి, బొల్ల సుదర్శన్, బచ్చు శ్రీనివాస్, బుంగమట్ల మహేష్, ఎర్రబోలు జంగయ్య, మైసోల్ల రామనర్సు, పిన్నంటి నరేందర్‌రెడ్డి, మైసొల్ల మత్యగిరి, కుంభం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరూర్ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



వలిగొండ, ప్రభాతవార్త ::

వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో వలిగొండ జడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గడ్డల మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడిగా రేఖ మచ్చగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎర్ర సాయిగౌడ్, ఉపాధ్యక్షులుగా మాటూరు సాయిగౌడ్, వాకిటి దీక్షిత్‌రెడ్డి, జినకల రాజు, కొల్లూరు వినోద్, జనరల్ సెక్రటరిగా పోలెపాక మహేష్, ననబాల నవీన్‌యాదవ్, జాయింట్ సెక్రటరి బుర్ర శ్రీకర్, కోశాధికారిగా బోగారం గణేష్‌లు ఎంపిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహాయాదవ్, గౌరవ అధ్యక్షులు వేముల ఎట్టయ్య, ఉపాధ్యక్షులు జినుకల మల్లేష్‌యాదవ్, బండారం మైపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరమేష్, కసిరబోయిన లింగయ్యయాదవ్, కసరబోయిన మచ్చగిరియాదవ్, బండారు చిన్న నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, మేడుదల నరేష్‌యాదవ్, పందిరి సంపత్, కొడితల కరుణాకర్, చిలకమర్రి ఉపేందర్, పోలపాక నరసింహా, వేముల నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం .. సీపీయం




వలిగొండ, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పహిల్వాన్‌పురం, టేకులదోమారం, దాసిరెడ్డిగూడెం, వర్కట్‌పెళ్ళి, సంగం గొల్లపెల్లి గ్రామాలలో సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని విస్మరించారని, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడి నడ్డి విరిచారని, నిరుద్యోగ సమస్యను పూర్తిగా మరిచారని, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చినెరవేర్చకనే మళ్ళీ ఎన్నికల సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, చీరిక శ్రీశైలంరెడ్డి, కాల్కురి రామచందర్, జంగయ్య, రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నగేష్, స్వామి, కృష్ణ స్వామి, ముత్యాలు, పాల్గొన్నారు.

## అధికారులతో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సమీక్ష



వైరా, సెప్టెంబర్01, ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ తహశీల్దార్‌లు, ఎంపిడివోలు, డిప్యూటీ తహశీల్దార్‌లు, ఆర్‌ఐలతో శుక్రవారం ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నియోజకవర్గ పరిధిలోని గృహలక్ష్మి దరఖాస్తులపై సమీక్ష, జీవో నెంబర్ 58,59 పట్ల పలు సూచనలు చేశారు. అధికారులు విధి నిర్వహణ పట్ల నిర్లక్షయం చేయకుండా పనులు పూర్తి చేయాలని అన్నారు. గృహలక్ష్మి దరఖాస్తులు విచారణ ఆన్‌లైన్ ఎక్కడ వరకు వచ్చాయని ఆయన అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలి

తుంగతుర్తి 01 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు న్యాయవాది ఎం.డి.ఖాలేద్ అహ్మద్, మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో ఇండియన్ నేషనల్ ఆర్మి డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నాడు దేశ స్వాతంత్రం కోసం ఎందరో వీరులు అమరులయ్యారని అన్నారు. బ్రిటిష్ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి చేయడం కోసం ఆనాడే 1942 సెప్టెంబర్ 1న ఇండియా నేషనల్ ఆర్మి ఏర్పడి బ్రిటిష్ వారితో పోరాటం చేసిందన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోని ప్రయత్నం చేస్తూ ముందుకు సాగితే సాధించలేనిది ఏది లేదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఒక శాస్త్రవేత్తతో ఒక ఇంజనీరుగా, సైనికుడిగా, ఒక డాక్టర్‌గా తయారై దేశం తరఫున దేశ సేవ చేసేందుకు ముందుండాలని అన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి కష్టపడి చదివితే ప్రయోజకులుగా మారుతారని అన్నారు. విద్యార్థులకు దేశభక్తిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు నసీరుద్దీన్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు నసీర్, అధ్యాపకులు అబ్దుల్ ముజీబ్, నసీర్, ఫిరోజ్ ఖాన్, బాలా సాహెబ్ పాల్గొన్నారు.

## క్రీడలు దేహా ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయి

తుంగతుర్తి 01 ప్రభాతవార్త



క్రీడలు దేహా ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి పాటు పడతాయని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాలల బాల బాలికలు పాల్గొనడం హర్షించదాయకమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించబోయే ఈ పోటీల్లో అన్ని రకాల క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య, పాఠశాల ప్రిన్సిపల్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు యాకయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, కలమ్మ, శ్రీనివాస్, జ్యోతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కోదండరామస్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత పూజలు



వైరా, సెప్టెంబర్01, ప్రభాతవార్త:

వైరాలో శ్రీకోదండరామస్వామి దేవాలయంలో శ్రావణమాస వరలక్షినమ వ్రత కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. పూజా సామాగ్రిని



వాసవి కిట్టీ పార్టీ వారి ఆధ్వరనయంలో భక్తులకు ఉచితంగా అందజేశారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులకు విడిజి2 నంబూరి మధుసూదన్‌రావు, విజయరాణి దంపతులు 300 మంది మహిళలకు కుంకుమ భరణిలను అందజేశారు. అనంతరం మహిళలకు తీర్థప్రసాదాలు అందించారు. శ్రీకోదండ రామస్వామి దేవాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు ఆధ్వర్యంలో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు కుంకుమ భరణిలను లయన్స్‌క్లబ్ సభ్యులు కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, నూకల శ్రీనివాసరావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఏపూరి రాజారావు, వనమా విశ్వేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ విధానం పునరుద్ధరించాలి



వైరా, సెప్టెంబర్01, ప్రభాతవార్త:

పిఆర్‌టియు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పిఆర్‌ఎస్ వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు ఆధ్వర్యంలో వైరా మండల తహశీలానదర్‌కి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు మాట్లాడుతూ సిపిఎస్ విధానం వలన ఉపాధ్యాయ, ఉద్యోగులకు జీవన భద్రత లేకుండా పోయిందని దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ సర్వీసులో ఉండి ప్రభుత్వానికి సేవలు అందించినందుకు గాను రిటైర్మెంట్ అయిన తర్వాత పింఛన్ రాలేనటువంటి పరిస్థితి నెలకొందని, ఇప్పటికే చాలా రాష్ట్రాలు ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాయని, తెలంగాణ రాష్ట్రం కూడా తక్షణం ఉద్యోగ ఉపాధ్యాయుల జీవన భద్రతను దృష్టిలో ఉంచుకొని ఓపిఎస్ విధానానినన పునరుద్ధరించాలని తహశీల్దార్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మహిళా బాధునఉయలు నాగరాణి, జ్యోతి, పిఆర్‌టియు వైరా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నర్సింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ, మండల బాధ్యులు దయాకర్‌రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇప్పట్నుంచే విస్తృత ప్రచారం చేయాలి

## - మాజీ మంత్రి సంభాని



*తల్లాడ, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పూర్తి స్థాయిలో ఇప్పట్నుంచే గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ బూత్ లెవల్ ఏజెంటర్లకు దిశా నిర్దేశం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన స్థానిక జివిఆర్ ఫంక్షన్‌హాల్ నందు శుక్రవారం ఏర్పాటు చేసిన మండల బూత్ ఏజెంట్ల, ఎన్రోలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల విజయానికి బూత్ ఏజెంట్ల పాత్ర కీలకమని, ఇప్పట్నుంచే పక్కా ప్రణాళికతో ఓటర్లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం, వైఫల్యాలను మోసపూరిత హామీలను, దుష్ప్రచారాలను తిప్పి గొట్టి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను బలంగా తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంట్‌యువజన కాంగ్రెస్ పరిశీలకులు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, గోళ్ళ అప్పారావు, సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, కాపా రామారావు, దీవెల కృష్ణయ్య, కొండూరు కిరణ్, కొర్రపాటి సాల్మన్‌రాజు, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, హలావత్ వెంకటేశ్వర్లు, తోట జనార్ధన్, చిత్తలూరు రమేష్, గోగుల రాఘవ, తాళ్ళ వెంకటేశ్వర్లు, బద్రు, హుస్సేన్ నాయక్, కటికి కిరణ్, అయిలూరు చలపతిరెడ్డి, ముప్వా రోశయ్య, కెవి నాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పార్టీ కాంగ్రెస్ -గాంధీ నగర్‌లో గడపగడపకు కొండూరు



*సత్తుపల్లి,సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త):*

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ప్రజలు తెలంగాణలో మార్పు కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కో - కన్వీనర్, ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని గాంధీనగర్‌లో శుక్రవారం కొండూరు సుధాకర్

మున్సిపాలిటీ పరిధిలోని గాంధీగర్ శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ మాన్ ఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు క ట్టించినటువంటి ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయి తప్ప నేడు తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలను ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, రానున్న ఎన్నికలలో ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర ప్రజల యొక్క సంక్షేమమే ధ్యేయంగా రూ. 500 లకే గ్యాస్ బండ, ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల సహాయం , మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అర్హులైనటువంటి వారికి నెలకు రూ. 4 వేల పింఛను, 18 సంవత్సరాలు పై బడిన విద్యార్థు లకు ఎలక్ట్రికల్ స్కూటర్ , నిరుద్యోగులకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ బృతి,, రైతులకు ఏకరాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ, తదితర పథకాలు ప్రభుత్వం ఏర్పడగానే పథకాలు అమలు చేయనుందని అన్నారు. ప్రజా సేవ చేయడానికి ముందుకు వచ్చానని, మీరంతా ఆశీర్వదించాలని ఆయన కోరారు. గాంధీ నగర్‌లోని పలు వీధులలో కొండూరుకు మహిళలు, పురుషులు, యువత , కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మావతి జ్యోతి రవీం ధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, ఉడతనేని అప్పారావు, గాది రెడ్డి సుబ్బారెడ్డి, టెక్స్ మో కృష్ణారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, మానస నాని, నాగళ్ల ప్రసాద్, పూసి గోవర్ధన్, కిరణ్ రెడ్డి, కంభం పాటి కాంతా రావు, ధరావత్ నాగరాజు, మహేంద్ర బాషా, బాబురావు, వీరస్వామి, చల్లగుళ్ల వెంకటేశ్వ రరావు, నాగళ్లరామారావు పాల్గొన్నారు.

# సత్తుపల్లికి అర్బన్ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం మంజూరు

## రూ.! కోటి 43 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం

*సత్తుపల్లి,సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త):*

ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా వారికి అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో నూతనంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపిహెచ్‌సీ) మంజూరైంది. ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి గాను రాష్ట్ర ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్య శాఖ రూ. 1 కోటి 43లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. గత మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సత్తుపల్లి ప్రాంతాలను సైతం నాడు సకాలంలో వైద్య సేవలందక విలువైన ప్రాణాలు మృత్యువాత పడిన సంఘటనలు న్నాయి . మెరుగైన వైద్య సేవలు స్థానికంగానే అందే విధంగా సత్తుపల్లి పట్టణంలో కొనసాగుతున్న 50 పడకల ఆస్పత్రి స్థానే 100 పడకల ఆస్పత్రిగా పెంచుతూ ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంజూరు చేయించి వీటి నిర్మాణానికి సీఎం కేసీఆర్ మరియు ఆరోగ్యశాఖ మంత్రిహరీశ్‌రావు ద్వారా రూ. 34 కోట్లు మంజూరు చేయించి ఈ ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా ప్రాథమిక స్థాయిలో వైద్యం మరింత మె రుగు పరిచే క్రమంలో వైద్య రంగం యొక్క అభివృద్ధిలో బాగంగా సాత్సంగా పట్టణంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయించి ఈ నిర్మాణానికి రూ. 1 కోటి 43 లక్షల జీవోను విడుదల చేయించారు. ఈ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో పట్టణ వాసులకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయని ఆస్పత్రి మంజూరు చేసిన సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# జేవీఆర్ కళాశాలలో ఎన్‌సీసీ అభ్యర్థుల ఎంపిక



*సత్తుపల్లి,సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11వ తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జేవీఆర్ కళాశాల మరియు దమ్మపేట గిరిజన సంక్షేమశాఖ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఎన్‌సీసీ ప్రవేశం కోసం అభ్యర్థుల ఎంపిక జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమానికి ఖమ్మం 11 బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్, ఎస్ఎం సుబేదార్ మేజర్, లలిత్ సింగ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పొనెం రామచంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు శరీరక ధారుఢ్య పరీక్షలు, రాత పరీక్షలు, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్ టేకర్ కె. మధు, సుబేదార్ నిరంజన్ చౌహాన్, హవల్దారన సాగర్, హవల్దార్, ఇళయరాజా, వివిధ ప్రాంతాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యా కుసుమం లక్ష్మీ వేణిశ్రీకి సండ్ర ఆశీస్సులు



*పెనుబల్లి, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త)*

టేకులపల్లి గ్రామానికి చెందిన వై. నరసింహారావు కుమార్తె వేణిశ్రీకి ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భం గా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విద్యా కుసుమాన్ని శాలువా కప్పి, ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో చదువు అనేది చాలా ముఖ్యమని రానున్న రోజుల్లో వైద్య సాంకేతిక రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, అందుకు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఏమవసరం ఉన్నా కానీ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోయినపల్లిలో పోషకాహార మాసోత్సవాలు



*కల్లూరు, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త)*

పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి 2 అంగన్‌వాడీ కేంద్రం నందు శుక్రవారం పోషక మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిశాల పద్మ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఏసిడిపిఓ రత్న మాట్లాడుతూ అందరూ కూడా పౌష్టికాహారం తినాలని సూచించారు. వయసుకి తగిన బరువు, ఎత్తు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఉమా, సెక్టార్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, యశోద, ఆదిలక్ష్మి, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు



*కల్లూరు, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని లింగాల గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ భర్త దేవరపల్లి నాగ ప్రసాద్ ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం ప్రసాద్ గృహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన చావా జ్యోతి, తాళ్ళూరి అప్పారావు, మద్దినేని సత్యనారాయణ, మునిగంటి శంకర్‌లను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, పాలెపు రామారావు, జట్టిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్కినేని రఘు, వేము కృష్ణ, తేళ్ళూరి శిరోమణి, సీహెచ్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కిషోర్ చేసిన అభివృద్ధి శూన్యం



*తుంగతుర్తి 01 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషోర్ చేసిన అభివృద్ధి శూన్యమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు తలపెట్టిన బిజెపి దీక్షను పోలీసులు భగ్నం చేశారు. పోలీసులు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడితే భూ కబ్జాలు, రైతులు వ్యవసాయం చేసుకుంటున్న వారి భూమిని కూడా లాక్కోని హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక మాఫీయాతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప అందులో కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. నియోజక వ ర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారాయని తన చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల పక్షాన పోరాడుతానన్నారు. ప్రజలందరికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని తాము శాంతియుతంగా నిరసన దీక్ష చేపడుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే కిషోర్ హయాంలో భూ కబ్జాలు, హత్యలు, దౌర్జన్యాలు, అక్రమాలే తప్ప అభివృద్ధి ఏమి లేదన్నారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకురాలు పేరాల పూలమ్మ, గాజుల మహేందర్, భూతం సాగర్, శ్యామ్, నరేష్, నాగరాజు, భాష, మహేష్, సందీప్ తదితరులు ఉన్నారు.

### తుంగతుర్తిలో ఉద్రిక్త వాతావరణం : భారీగా మోహరించిన పోలీసులు

తాము ఎట్టి పరిస్థితుల్లోను దీక్ష చేపట్టే తీరుతామని అంటూ బిజెపి నేతలు ఒకవైపు మరోపక్క అధికార బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ర్యాలీ పోలీసులను ముచ్చెమటలు పట్టించాయి. దీంతో బిజెపి బిఆర్ఎస్ అనుకూల వ్యతిరేక నినాదాలతో తుంగతుర్తి పట్టణం మారు మ్రోగింది. దీంతో ఏమి జరుగుతుందో అనే సందేహాలు నెలకొంది. పోలీసులు భారీ ఎత్తున మోహరించి ఏలాంటి సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను పర్యవేక్షించారు. శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్‌కు వ్యతిరేకంగా బిజెపి నేతలు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు. అయితే బిజెపి దీక్ష చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నేతలు భారీ ర్యాలీ చేపట్టారు. ఒకవైపు బిజెపి నినాదాలు మరోవైపు బిఆర్ఎస్ చేపట్టిన ర్యాలీ చౌరస్తాకు చేరుకోవడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీంతో పోలీసులు బిజెపి దీక్షను భగ్నం చేసి బిజెపి నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో పరిస్థితి ప్రశాంతంగా మారింది.

## కిషోర్‌పై తప్పుడు ప్రకటనలు చేస్తే ఖబర్దార్

*తుంగతుర్తి 01 ప్రభాతవార్త*

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌పై బిజెపి నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తే ఖబర్దార్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య హెచ్చరించారు. శుక్రవారం మూడోసారి ఎమ్మెల్యే కిషోర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు గ్రామపంచాయతీకి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5,400 కోట్లకు పైగా వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే కిషోర్‌కు దక్కిందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిగా మారనున్నట్లు తెలిపారు. దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం దళిత బంధు పథకాన్ని రాజకీయాలకు అతీతంగా అందించడం జరిగినట్లు తెలిపారు. నిరుపేదల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం, గృహలక్ష్మి, బిసి బంధుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి లబ్దిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని లేని యెడల ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి హ్యాట్రిక్ విజయం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌దేనని అన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి సైదులు, వ రామచంద్రారెడ్డి, ి శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, యాదగిరి, భిక్షం, పరమేష్, సాయిలు, పాల్గొన్నారు.

## గరిడేపల్లి పాఠశాలలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ



*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ పై ప్రతిజ్ఞ శుక్రవారం నిర్వహించారు.స్వచ్ఛ పక్వాడ పక్షోత్సవాల సందర్భంగా ప్రార్ధన సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు.స్వచ్ఛతను పాటించడం అందరి బాధ్యత అన్నారు.స్వచ్ఛతతోనే ఆరోగ్యం,ఆనందం లభిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుంకు నాగిరెడ్డి,అంగన్ వాడి టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి



*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

ఉద్యోగ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు పరచాలని సిపిఎస్ స్కీంను తక్షణమే రద్దు చేయాలని పిఆర్‌టియు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.రాములు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఉపాధ్యాయులు కామేపల్లి మండల వ్యాప్తంగా నల్లబ్యాడ్జీలుధరించి విధులకు హాజరు అయ్యారు.రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు డిమాండ్ల పరిష్కారానికై శాంతియుత ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఉద్యోగ,ఉపాధ్యాయులను సిపిఎస్ స్కీం పట్టిపీడిస్తుందన్నారు.సిపిఎస్ వలన నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో సంఘ నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు,ఎస్.నాగిరెడ్డి,ఏ దర్గయ్య, యాస శ్రీనివాసరావు,దునక వెంకటేశ్వర్లు, జ్యోతి,విజయలక్ష్మి, రమాప్రభ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిబాబుయాదవ్‌ను పరామర్శించిన నాయకులు



*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ రాజకీయ గొడవల నేపథ్యంలో అరెస్ట్ అయి జైలు కెళ్లి బెయిల్‌పై విడుదలైన డిసిసిబి డైరెక్టర్,జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్‌ను వారి స్వగృహంలో జిల్లా అఖిల భారత యాదవమహాసభ అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య,అఖిల భారత యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, బిజెపి జిల్లా నాయకులు అల్లిక అంజయ్య యాదవ్‌శుక్రవారం పరామర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాలకు పైగా జిల్లాలోని యాదవ సంఘాన్ని,గొర్రెల పెంపకం దారుల సంఘాలను అభివృద్ధి పరుస్తూ డిసిసిబి డైరెక్టర్‌గా మూడు సార్లు చేసిన మల్లిబాబుయాదవ్‌పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపటం చాలా హేయమైన చర్య అన్నారు.బీసీ వర్గాల నాయకుల్ని,రాజకీయంగా ఎదగకుండా అగ్రకుల నాయకులు అణచివేస్తున్నారని విమర్శించారు.ఇకనైనా బీసీ,ఎస్సీ,ఎస్టీలపై ఇలాంటి అక్రమ కేసులు ఎత్తివేయాలని పోలీసులను వారు కోరారు.




## శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయంకు 'ఉన్నం' శంఖుస్థాపన



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామం నందు నూతనంగా నిర్మించనున్న శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయంకు శుక్రవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, ఎంపిటిసి మెంబర్ చంద్రమ్మ, నేలకొండపల్లి, రాజేశ్వరపురం పిఎసిఎస్ అధ్యక్షులు కోటి సైదారెడ్డి, తన్నీరు కృష్ణమూర్తి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, దాసరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ వితరణ



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

నాచేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంకు శుక్రవారం గ్రామ రాయల యూత్ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్‌ను వితరణగా అందచేసారు. సీలింగ్ ఫ్యాన్‌ను అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మికి వారు అందచేసారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు గట్టిగుండ్ల విజయ్, రాయల యూత్ సభ్యులు గోరంట్ల మారయ్య, దేవపొంగు నాగరాజు, గట్టిగుండ్ల సురే ందర్, గట్టిగుండ్ల తిరుపతిరావు, గణపారపు బద్రి, గట్టిగుండ్ల గోపి, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతికి వెళ్తున్న గ్రామస్తులు



*ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన కల్తీ వెంకట్ కాంగ్రెస్ పార్టీ భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగించుకున్న సందర్భంగా భట్టి విక్రమార్కను కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఇడుపులపాయలోతన స్వర్గస్తులైన స్థలాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తన వెంటనే పాదయాత్ర ముగించుకున్న సందర్భానుసారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకోవడం జరిగింది.

# షీటీమ్స్‌తో మహిళల భద్రతకు మరింత భరోసా

**-విద్యా సంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్ నిరంతర నిఘా**

**-ఖమ్మం పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్**



**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :**
జిల్లాలో షీ టీమ్స్ సిబ్బంది మహిళలను, విద్యార్థినిలను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. ఆగష్టు నెలలో వచ్చిన ఫిర్యాదులలో 02 ఎఫ్ఐఆర్స్, 02 పెట్టి కేసులు నమోదు చేయడంతో పాటు ఇద్దరికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్ళలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కేజీబీవీ స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్ / ఫోక్సో/షీ టీమ్స్ / యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా మహిళలు, బాలికలు, విద్యార్థిని, విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికల విద్యార్థినిలు షీ టీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. ఎలాంటి వేధింపుకైన గురయ్యే మహిళలు షీ టీమ్‌కు ఫిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతేకాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ -100కు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్ళేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659222కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మీకుకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని మీతకు తెలియకుండా షీ టీమ్ పోలీసులు విద్యాసంస్థల వద్ద రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్‌లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుందని తెలిపారు.

# ఓటరు నమోదుకు నేడు,రేపు ప్రత్యేక క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 – ప్రభాతవార్త:**
ఓటరు నమోదుకు శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. 1.10 .2023 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 2,3 తేదీలు శని, ఆదివారాల్లో నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపుల్లో ప్రతీ ఓటరు తన ఓటును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. తప్పులు లేని పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కానయంపుల్లో ఏమైనా తప్పొప్పులుంటే ఓటరు నిర్ణీత ప్రాఫార్మాలో ధరఖాస్తులు చేయాలని చెప్పారు. ప్రత్యేక శిబిరాలు నిర్వహణ రోజుల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6, సవరణలు, మార్పులు చేర్పులకు ఫారం 8, తొలగింపునకు ఫారం7ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేక శిబిరాలను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. క్యాంపుల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

**వివరాలు వెల్లడించిన పోలీసు కమిషనర్**

**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త :**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పలు దొంగతనాలలో కీలక నిందితుడు అయిన వ్యక్తిని శుక్రవారం ఖమ్మం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఖమ్మం కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దొంగను, పట్టుబడిన బంగారు, వెండి ఆభరణాలకు చూపించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గన్నవరం మండలం వైఎస్సార్ కాలనీకు చెందిన ఆవుల కిరణ్‌కుమార్ అలియాస్ రాహుల్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి ఎలాగైన డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నేర ప్రవృత్తిని ఎంచుకుని అపార్టుమెంట్‌లలో తాళం వేసి ఉన్న ఇళ్ళల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తున్నాడని, అదేవిధంగా ఖమ్మం 3వ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఇంటిలో కూడా దొంగతనం చేసాడని, కాగా శుక్రవారం ఉదయం సుమారు 8.30 గంటలకు సీసీఎస్, ఖమ్మం 3వ టౌన్ పోలీసులు ప్రకాష్ నగర్ బ్రిడ్డి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు పేర్కొన్నారు. నిందితుని వద్ద నుండి 242 గ్రాముల బంగారు నగలు, 5.5 కేజీల వెండి వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మొత్తం వీటి విలువ సుమారు రూ.18లక్షలు ఉంటుందని తెలిపారు. వీటిని రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ టీ.రవి, ఏసీపీ ఖమ్మం టౌన్ ఎస్.వీ.హరికృష్ణ, సీసీఎస్ సీఐలు బీ.బాలాజీ, బీ.బాలకృష్ణ, ఖమ్మం 3టౌన్ ఎస్‌హెచ్‌వో బీ.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే చెన్నై షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

**ఖమ్మం గుమ్మంన వెలసిన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం**

**ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ తార కృతి శెట్టి , రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ పలువురు ప్రముఖులు రాక**





**ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:**
ఖమ్మం గుమ్మంన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం నేడు ప్రారంభానికి సిద్ధమైంది. ఖమ్మం బైపాస్ రోడ్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో అధునాతన హంగులతో నిర్మించిన ది చెన్నై షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం కానుంది. ప్రముఖ సినీ తార కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా 17 వ షోరూం ఆవిష్కృతం కానుంది. విశాలమైన పార్కింగ్, లెక్కకు మించి వెరైటీలు, సరికొత్త డిజైన్లతో మగువల మనసు దోచే పట్టు ఫ్యాన్సీ, కిడ్స్, మెన్స్ వేర్, సరి కొత్త డిజైన్లతో రూపొందించిన జ్యూయలరీ అతి తక్కువ ధరకే అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమానికి ది చెన్నై షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మర్రి శశిధర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం మేయర్ పూనుకోలు నీరజ పలువురు నగర ప్రముఖులు హాజరుకానున్నారు.

# కార్మికులకు నెలలోపు వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లింపునకు సంసిద్ధం

**- వేజ్‌బోర్డు ఏరియర్స్ రూ.1726 కోట్లు చెల్లింపునకు భారీ కసరత్తు**

**- సీఎండీ శ్రీదర్ ఆదేశంపై ముమ్మర ఏర్పాట్లు**

**- అన్ని విభాగాలను సన్నద్ధం చేసిన డైరెక్టర్ పా బలరాం**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 – ప్రభాతవార్త:**
సింగరేణి కార్మికులకు చెల్లించాల్సి ఉన్న 23 నెలల 11వ వేజ్‌బోర్డు బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశించిన నేపద్యంలో డైరెక్టర్ (పా) బలరాం సారథ్యంలో ముమ్మర ఏర్పాట్లను చేపట్టారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.1726 కోట్లను బకాయిలుగా చెల్లించనున్నామని, సగటున కార్మికుడు సుమారుగా రూ.4 లక్షల వరకు ఏరియర్స్ అందుకుంటాడని బలరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా పెద్ద మొత్తంలో వేతన బకాయిలను చెల్లిస్తున్న నేపద్యంలో ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఉండేందుకు వీలుగా నెల రోజుల వ్యవధిలో రెండు విడతలుగా బకాయిలను కార్మికుల ఖాతాల్లో జమ చేయనున్నామని తెలిపారు. వేతన బకాయిలను లెక్కింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించడానికి పర్సనల్ విభాగం, అకౌంట్స్, ఆడిటింగ్, ఈఆర్‌పీ, ఎస్ఏపీ, ఐటీ తదితర అన్ని విభాగాల సమన్వయంతో శుక్రవారం నుంచి ప్రక్రియ ప్రారంభించామన్నారు. ముందుగా ఉద్యోగుల వేతన ఏరియర్స్ పై ఆడిటింగ్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని, అనంతరం ప్రోగ్రామ్ రూపకల్పన, ఎస్ఏపీ టెస్టు రన్‌లను కూడా తక్కువ సమయంలో పూర్తి చేసి చెల్లింపులకు మార్గం సుగమం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏ దశలోనూ జాప్యం జరగరాదని స్పష్టం చేశారు. నెల రోజుల్లోపు చెల్లించాలని ప్రాథమికంగా అనుకుంటున్నప్పటికీ అంతకన్నా ముందే చెల్లించడం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 11వ వేజ్‌బోర్డును వేతనాలను అందరికన్నా ముందే సింగరేణిలో అమలు జరిపామని, ఈ మేరకు కంపెనీకి ఏడాదికి సుమారు రూ.1200 కోట్ల అదనపు వ్యయం అవుతోందని, దీనితోపాటు ప్రస్తుతం చెల్లించే ఏరియర్స్ రూ.1726 కోట్లతో కలిపి మొత్తం దాదాపు రూ.3 వేల కోట్ల చెల్లింపులను చేయనుందని పేర్కొన్నారు. ఈ బకాయిలను ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న కార్మికులకు చెల్లిస్తున్నామని, పదవీ విరమణ పొందిన కార్మికులకు త్వరలో చెల్లిస్తామన్నారు. ఈ సమావేశంలో జీఎం పర్సనల్ హనుమంతనావు, జీఎం సుబ్బారావు, జీఎం రమణ; పీఎం హరప్రసాద్, డీజీఎం వెంకటేశ్వరరావు, మేనేజర్ ఐటీ వేణుగోపాల్, డీజీఎం అజయ్‌కుమార్, పర్సనల్ మేనేజర్ వరప్రసాద్, డిప్యూటీ పీఎం ప్రవీన్, సీనియర్ పీవో సత్యనారాయణలు పాల్గొన్నారు.


**SWARNA BHARATHI**
**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**
(Accredited by NAAC)
Approved by AICTE, Non-Minority & Affiliated to JNTUH
**SBIT**
Pakabanda Street, Khammam - 507 002

**TSEAMCET SPOT ADMISSIONS – 2023**

Applications are invited from the eligible candidates for admission into I year B.Tech. for the leftover seats after TSEAMCET-2023 Counselling for the Academic Year **2023-24**.

| Courses | ECE | EEE |
|---|---|---|

The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website: **www.sbit.ac.in/spot_admissions**. Candidates may attend for the Spot Admissions with all original certificates at **11:00 AM on 04-09-2023** at Main Block, SBIT. Admissions will be made strictly as per the guidelines of the Convener, TSEAMCET-2023. The last date for submission of application along with copies of relevant certificates is **03-09-2023 by 5 PM.**

Date:**01-09 -2023**

Dr. G. Raj Kumar, M.Tech., Ph.D., Principal
Sri G. Krishna, M.Sc., M.Ed. Chairman

Mobile: **9849987609**, Ph.No.**8712112331,8712712331**, **www.sbit.ac.in; sbitengg@gmail.com**